AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 286 | బుధవారం 26, జూన్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

## సమాఖ్య స్ఫూర్తికి చిహ్నంగా రేవంత్

- సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన తీరు
- ముగ్గురు కేంద్ర మంత్రులతో భేటీ
- వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి..
- లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరైన రేవంత్






వివరాలు 6లో..

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగు తోంది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపీకైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువు దీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను కలిసి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో తొలి రోజైన సోమవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు.



## రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ రైతుబంధు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ విప్లవాత్మక పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలోనే తొలిసారి కేసీఆర్ హయాంలో రైతు బంధు అమలు చేశామన్నారు. ఫార్మర్ ఫస్ట్ అనేది కేవలం నినాదం కాదని, దీనికి కొన్ని విప్లవాత్మక విధానాలు మద్దతుగా నిలిచాయని చెప్పారు. అది కేసీఆర్ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతు మరణాలు తగ్గడంపై అరవింద్ వారియర్ అనే నెటిజన్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ స్పందించారు. తాము తీసుకొచ్చిన పథకాల గురించి వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు ఖాతాల్లో వేశామన్నారు. ప్రతి రైతుకు రైతు బీమా పేరుతో రూ.5 లక్షల జీవిత బీమా కల్పించామని తెలిపారు. రూ.25 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేశామని వెల్లడించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మిషన్ కాకతీయలో భాగంగా వేల చెరువులను పునరుద్ధరించామని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించామని చెప్పారు.



## జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

- ఫోన్ చేసి మాట్లాడిన పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్
- మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం
- జీవన్ ఇంటికి వెళ్లి చర్చించిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు
- రాజీనామా అంశాన్ని ఉపసంహరించుకున్న జీవన్‌రెడ్డి

వివరాలు 2లో..




## డ్రగ్స్ విషప్రయోగంతో సమానం

వార్త 2లో

డ్రగ్స్ నిర్మూలకు ప్రభుత్వం కఠిన చర్యలు
జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన భట్టి



## విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

- జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు
- ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కెసిఆర్ పిటిషన్
- రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

పేజీ 2లో

## ఢిల్లీలో వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ

### ఇరువురి మధ్య జాతీయ ప్రయోజనాలపై చర్చ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు. అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

## కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

### సిఎం రేవంత్ వెంట ఢిల్లీకి చేరుకున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:బీఆర్ఎస్ కు వరుసగా షాకులమీద షాకులు తగులుతున్నాయి. ఇటీవలే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరగా.. లేటెస్ట్ గా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ వెంట ఢిల్లీ వెళ్లిన మహిపాల్ రెడ్డి ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. ఎన్నికల ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. ఎన్నికల ఫలితాల తర్వాత పోచారం, సంజయ్ కుమార్ పార్టీలో చేరారు. గూడెం మహిపాల్ కాంగ్రెస్ లో చేరితే బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య 6 కు చేరుతుంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి ఇండ్లు, ఆఫీసుల్లో ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దాడులుచేశారు. అక్రమ మైనింగ్‌తో రూ.300 కోట్లు కూడబెట్టారని గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన మరో రూ. 39.08 కోట్లు ఎగవేసినట్టు వెల్లడించారు.

## భవిష్యత్ బిఆర్ఎస్‌దే .. ఎవరూ తొందర పడకండి

పేజీ 2లో

### ఎమ్మెల్యేలతో కెసిఆర్ లంచ్ మీటింగ్

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.



# డ్రగ్స్ విషప్రయోగంతో సమానం

## డ్రగ్స్ నిర్మూలకు ప్రభుత్వం కఠిన చర్యలు

## జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన భట్టి






**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం. కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

## జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు

## ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కెసిఆర్ పిటిషన్

## రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అండ్ రిఫరెన్స్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో.. తదుపరి ఉత్తర్వుల వచ్చే వరకూ విచారణపై కోర్టు స్టే విధించింది. విచారణను వచ్చే నెల 23కు వాయిదా వేసి.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2011లో రైలురోకోకు కేసీఆర్ పిలుపునివ్వడంతో కేసు నమోదైంది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసు కొట్టివేయాలని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రోకో కార్యక్రమంలో తాను ఎక్కడా లేనని పిటిషన్ వేశారు.

# జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

## ఫోన్ చేసి మాట్లాడిన పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్

## మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం

## జీవన్ ఇంటికి వెళ్లి చర్చించిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు

## రాజీనామా అంశాన్ని ఉపసంహరించుకున్న జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత మీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది మీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు. అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా, జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశబూరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై అలకబూని.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటన చేసిన ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఏఐసీసీ ఏకంగా మంత్రి పదవి ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరూ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారని సమాచారం. మ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇరువురు నేతలు మంతనాలు కొనసాగించారు. ఇందులో భాగంగానే పార్టీ మంత్రి పదవిని ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ కూడా సుముఖంగా ఉంది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రంగంలోకి దిగారు. ఫోన్ చేసి మాట్లాడారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్లు రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని కోరుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై జీవన్‌రెడ్డి కినుక వహించిన విషయం తెలిసిందే. తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇది తనను అగౌరవపరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలుపంచుకున్నారు.

# భవిష్యత్ బిఆర్ఎస్‌దే.. ఎవరూ తొందరపడకండి

## ఎమ్మెల్యేలతో కెసిఆర్ లంచ్ మీటింగ్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరినామం

## మూడు బాక్సుల్లో ఆధారాలు కోర్టుకు సమర్పణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల్లో పెనుసంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుంది. ఇప్పటికే పలు సంచలన విషయాలు ఈ కేసులో బయటకిరాగా.. తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎవిడెన్స్ మెటీరియల్ మొత్తాన్ని పోలీసు ఉన్నతాధికారులు కోర్టుకు సమర్పించారు. మూడు బాక్సులలో న్యాయస్థానంలో ఆధారాలు సమర్పించడం జరిగింది. ఇందులో హార్డ్ డిస్కులు, సిడీ, పెన్ డ్రైవ్‌లను పోలీసు కోర్టు ముందు ఉంచారు. ÷నైల్‌గా అన్నిటినీ జత పరుస్తూ పోలీసులు మూడోసారి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కాగా.. ఈ ఆధారాలను నిందితులకు తెలీకుండా రహస్యంగా ఉంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. అనంతరం మాజీ అడిషనల్ ఎస్పీల బెయిల్ పిటిషన్ ల పై విచారణ వాయిదా పడింది. ఇదిలా ఉంటే.. బుధవారం నాడు తిరుపతన్న, భుజంగ రావ్ బెయిల్ పిటిషన్‌లపై న్యాయస్థానంలో విచారణ జరగబోంది.

# విద్యుత్ కొనుగోళ్లపై మరింత సమాచారం ఇవ్వండి

## కెసిఆర్‌కు మరో లేఖ రాసిన నరసింహారెడ్డి కమిషన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ కొనుగోళ్లపై విచారణ చేస్తున్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మరో లేఖ రాసింది. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై మరింత సమాచారం ఇవ్వాలని ఈ నెల 19న లేఖ పంపించింది. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంపై మరిన్ని వివరాలు తెలియజేయాలని అందులో పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ నుంచి కొన్న విద్యుత్ గురించి మరింత సమాచారం కోరింది. ఇటీవల కమిషన్ ఎదుట పలువురు లేవనెత్తిన సందేహాలను లేఖలో ప్రస్తావించింది. వాటిపై ఈ నెల 27 లోపు సమాధానమివ్వాలని కమిషన్ సూచించింది. అయితే మరోవైపు కమిషన్‌నే రద్దు చేయాలని కెసిఆర్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# కాళోజీ కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచండి: కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళోజి కళాక్షేత్రంతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు ( ఐ ఆర్ ఆర్) పనులను కూడా వైస్ చైర్మన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కళా క్షేత్రం నిర్మాణ పనులు 80 శాతం పూర్తి కావడం జరిగిందని మిగతా ఫీనిషింగ్ పనులను ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు ఇప్పటికీ 70 శాతం పూర్తి కావడం జరిగిందని, మిగతా వివాదంలో ఉన్న స్థలాలను త్వరగా పరిష్కరించి ఐ ఆర్ ఆర్ ప్యాచ్ వర్క్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీం రావ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత భాస్కర్ రెడ్డి దంపతులపై దాడి

## శ్రీదేవి మృతి..ఆస్పత్రిలో పరామర్శించిన అఖిలప్రియ

ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మంగళవారం సాయంత్రం తెదేపా నేత ఏవీ భాస్కర్‌రెడ్డి, శ్రీదేవి దంపతులపై ప్రత్యర్థులు దాడి చేశారు. ఈ దాడిలో శ్రీదేవి మృతి చెందగా, భాస్కర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆళ్లగడ్డలో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీదేవి భౌతికకాయాన్ని తెదేపా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించారు. ఘటనకు సంబంధించి పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# 10 ఎకరాలకే రైతు భరోసా ఇవ్వాలి

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ లోని రైతు వేదికలో రైతు భరోసా రైతుల రుణమాఫీ ఎలా ఉండాలి అనే అంశంపై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. నేరుగా రైతులతో దృశ్య శ్రావణం ద్వారా ముఖాముఖి గా రైతులతో మాట్లాడారు. రైతు భరోసా ఎంత వరదాకా ఇవ్వాలి అనే అంశం పైన రైతులు 10 ఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేయడం చాలా సంతోషకర విషయమని రైతులు సంబరపడ్డారు. అయితే వడ్లకు బోనస్ గా 500 రూపాయలు చెల్లించాలని మంత్రికి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రి రైతులతో నేరుగా మాట్లాడడం రైతుల సలహాలు తీసుకోవడం వలన ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో రైతుల సలహాలతో రైతు భరోసా ఇచ్చే ఆలోచన చేస్తుందని మంత్రి రైతులకు తెలిపారు. ఆర్మూర్ రైతు



వేదికలో వ్యవసాయ అధికారులు ఫీల్డ్ ఆఫీసర్లు ఆర్మూర్ డివిజన్ రైతులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు



**చేర్యాల,జూన్ 25 అక్షిత ప్రతినిధి:**

ఢిల్లీలో బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకరోత్సవం సందర్భంగా, చేర్యాల మండల నాయకులు ఢిల్లీకి బయలుదేరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చేర్యాల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ, నేను ఎల్లప్పుడూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింహ రావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఉడుముల బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి కాజా, నాయకులు పరశురాములు, రాజు, ఖలీల్ పాషా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం




**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ పై కేబినెట్ అమోదించడాన్ని హర్షిస్తు అనంతారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ల చిత్రపటాలకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్, సల్ల పాండు, రైతులు అంజమ్మ, ఇందిరమ్మ,ఐలయ్య, కళ్లెం.సత్యనారాయణ రెడ్డి,రాజిరెడ్డి, సత్తయ్య,రాజయ్య,మల్లారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు జంగయ్య,మల్లేష్, రాంబాబు,నవీన్, రాజలింగం,వంశి, బండిరాలశివ తదితరులు పాల్గొన్నారు.

## యాకూబ్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

చేర్యాల, జూన్ 25 అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన మమ్మద్ యాకూబ్ ఇటీవల యాక్సిడెంట్ అయి మరణించినందున, తనతో చదువుకున్న ఎస్ ఎస్ సి 2009-2010 బ్యాచ్ కి చెందిన స్నేహితులు 13వేల రూపాయలను యాకూబ్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేసినారు.



## పోలీసుల సమక్షంలో అంజనీ ఫ్యాక్టరీకి నోటీసులు అంటించిన చింతలపాలెం గ్రామపంచాయతీ సిబ్బంది

ఇప్పటివరకు మూడు నోటీసులు లే

ఫైనల్ వీరికి మాత్రం 4

ఒక్కరోజులో ఏం జరిగింది?

మళ్లీ మూడు రోజులు వ్యవధి

అంజని సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై

ప్రజావాణిలో దరఖాస్తు

రంగంలోకి కొత్త పైరవి దారులు




**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సీఐ నుంచి ఫోన్ ఈరోజు బందోబస్తు అందించలేం మూడు రోజులు గడువు కావాలి చింతలపాలెం మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై నెల రోజులుగా చింతలపాలెం గ్రామపంచాయతీ నుంచి నోటీసులు వస్తున్నా అంజనీ ఫ్యాక్టరీ నుండి స్పందన లేకపోవడంతో లేబర్ కాలనీ కూల్చడకు మాకు బందోబస్తు కావాలని చింతలపాలెం ఎస్ఐ కి రెండు రోజుల క్రితమే లికిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చిన చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యవర్గం.కానీ ఏం జరిగిందో ఏమోగానీ మళ్లీ కొత్తగా నాలుగో నోటీస్ అంటూ మళ్లీ మూడు రోజులు వ్యవధితో నోటీస్ పంపడం ఆ నోటీసు బందోబస్తుగా సీఐ ని చేర్చడం మొత్తం మారిపోయిందని చింతలపాలెం ప్రజలు భావిస్తున్నారు.మా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందడం ఎంతమందికి ఇష్టం లేదు అర్థం కావటం లేదని అదే సామాన్యులకైతే ఇలా ఉంటదా అని ప్రజలనుకుంటున్నారు.సోమవారం జరిగిన సూర్యాపేట జరిగిన ప్రజావాణిలో అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై కంప్లైంట్ ఇవ్వటం,పూర్తి ఎంక్వయిరీ కొరకు ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ డిపిఓ రాయడం జరిగిందని మా గ్రామానికి రావలసిన టాక్స్ రూపంలో పన్ను వాటా మాకు రావాల్సిందేనని చింతలపాలెం యువకులు తేల్చేసి చెప్తున్నారు.

# సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలి...



## రైతులు అధిక దిగుబడులు సాధించాలి...

## పచ్చిరొట్ట పంట పరిశీలన...

## రైతులతో కలిసి వరి నాట్లు నాటిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జిల్లాలోని వడ్లకొండ గ్రామంలో రోహిణీ కార్తెలో నారు పోసి (ఎడగారు) రైతులు నాట్లు వేస్తున్న సందర్భంగా వరి నాట్లు వేస్తున్న రైతులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటకు వరి నాట్లు వేస్తున్నారు? ప్రతి రోజూ ఎంత మంది నాట్లు వేస్తున్నారు? ఎంత కూలీ ఇస్తున్నారు? అని కలెక్టర్ రైతులను అడుగగా, 3 ఎకరాల్లో పంటకు వరి నాట్లు నాటుతున్నామని, రోజుకు పది మందితో కూలీ రూ. 300 చెల్లిస్తున్నారని రైతులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం స్థానిక (వడ్లకొండ) గ్రామంలోని మారబోయిన బుచ్చిరాములు రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా వారితో మమేకమై నాట్లు వేస్తూ, సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని, అలాగే సకాలంలో నాట్లు వేసి అధిక మంచి దిగుబడులు సాధించాలని కోరారు.అనంతరం స్థానిక (వడ్లకొండ) గ్రామంలోని ఆకుల భిక్షపతి రైతు పొలంలో వేసిన పచ్చిరొట్ట పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పచ్చిరొట్ట పంటను వేయటం వల్ల భూసారం పెరుగుతుందని, భూమిలో సేంద్రీయ పదార్థం పెరగడం వలన నీరు నిలుపుకొనే సామర్థ్యం పెరుగుతుందని, అన్ని రకాల పోషకాలు భూమికి అందడం వలన అధిక దిగుబడులు రాబట్టవచ్చని రైతులకు సూచించారు. ఈ విత్తనాలపై ప్రభుత్వం రాయితీని అందిస్తోందని తెలిపారు.ఈ పరిశీలనలో ఆయన వెంట డీఏఓ వినోద్ కుమార్, ఏఈఓలు, ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.





## రెండో రోజు వరంగల్‌లో కొనసాగుతున్న జూడాల సమ్మె



**వరంగల్, అక్షిత బ్యూరో**

తెలంగాణ వ్యాప్తంగా రెండోరోజు కొనసాగుతున్న జూనియర్ డాక్టర్ల సమ్మె. సోమవారం ప్రభుత్వంతో జూనియర్ డాక్టర్ల చర్చలు అసంపూర్ణం.మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఎంజిఎం దవాఖాన వరకు నిరసన ర్యాలీ చేపట్టిన జూడాలు.జూడాలతో తెలంగాణ ప్రభుత్వం మరోసారి చర్చలకు వెళ్లే అవకాశం. ఉన్నట్లు జూడాలు తెలిపారు.

## జీతాలు లేక ఆందోళనకు దిగిన ఎన్ఐటి పొరుగు సేవల ఉద్యోగులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఔట్ సోర్సింగ్ బిఎమ్ఎస్ 80 మంది కార్మిక ఉద్యోగులు ఆందోళనలు చేపట్టారుతొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.2నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, మెయిన్ గెట్ ముందు ధర్నాకు దిగారు.చిన్న జీతాలు అపడంతో కుటుంబంలో తినడానికి తిండి లేకుండా పస్తులు ఉంటున్నామన్నారు.తక్షణమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## విధినిర్వహణలో ఆలసత్వం వద్దు..అదనపు డీసీపీ సురేష్ కుమార్






**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి ఒక రోజు శిక్షణ తరగతులను కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేశారు . రాష్ట్ర సెక్యూరిటీ వింగ్ ప్రధాన కార్యాలయంకు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పర్సనల్ సెక్యూరిటీ వింగ్ ఇంచార్జి డీఎస్పీ నర్సిరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతుల్లో వ్యక్తిగత భద్రతా సిబ్బందితో పాటు బాంబు నిర్వీర్యం విభాగం నిర్వహించాల్సిన విధులతో పాటు పి.ఎస్.ఓ భద్రత కల్పిస్తున్న వ్యక్తులను శత్రువుల నుండి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సంబంధిత విభాగం అధికారులు వ్యక్తిగత భద్రతా సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి వుంటుందని. శత్రువులకు ఎలాంటి అవకాశం కల్పించిన భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఇలాంటి ప్రమాదాల నివారణకై వ్యక్తి భద్రతా సిబ్బందికి తెలియజేశారు.

## మహిళా శక్తి కార్యక్రమం అమలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్

వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.పాల్గొన్న వివిధ శాఖల అధికారులు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# కణికుని నీతికి అప్‌డేటెడ్ వెర్షన్



'మహారాజా..! కూటకార్యం మహా గుప్తం. నూరు మాయోప వేషాలతోనైనా జనుల దృష్టి మరల్చాలె. శత్రువు లోభి అయితే ఆశ చూపి వశపరుచుకోవాలె.సమబలుడైతే నిందలు వేసి, మోసం చేసి కడతేర్చాలి' అని మహాభారతం ఆదిపర్వంలోని ఉప పర్వమైన సంభవ పర్వ ముగింపులో ధృతరాష్ట్రునికి బోధిస్తడు కణికుడు. ఇదే కణిక నీతి. కణికుని నీతికి అప్‌డేటెడ్ వెర్షనే నిన్నటి మాజీ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పార్టీ ఫిరాయింపు. మొన్నటి విద్యుత్తు కొనుగోళ్ల మీది విచారణ కమిషన్. మాయపుటెత్తుతో జాతీయ యవనికలో కేసీఆర్ కీర్తికి మసిపూసే కపట నాటకానికి విచారణ కమిషన్ తెరలేపితే.. ఆయన్ను అస్థిరపరిచి కార్యభంగం లేకుండా బొగ్గుట్టను ఎత్తుకుపోయే కలి పురుష వ్యూహమే పోచారం కప్పగెంతులు.తెలంగాణకు ఆపద వస్తే.. ఎన్నిసార్లయినా చావు నోట్లె తలపెట్టి ఆపగలిగే గండర గండడు కేసీఆర్. గద్ద దొంగ దెబ్బ నుంచి పిల్లలను కాయగల్గేది తల్లికోడి రెక్క బల్కరమే గానీ.. తువ్వలు, తుప్పల చాటు లెప్పుటికీ దాపు కాదు. తెలంగాణ జోలికొస్తే కేసీఆర్ తల్లి కోడై కాదు, బెబ్బులి పులై లేస్తడు. అందుకే బలవంతుడైన యోధుడిని ఎదుర్కోవటం కంటే ప్రజల్లో పలుచన చేసి, అతని శక్తియుక్తులను నిర్వీర్యం చేసే కూటపుటెత్తే కణిక నీతి. ఈ మాయోపవేశం నుంచి పుట్టినవే కప్పదాట్లు, విచారణ కమిషన్లు.తెలంగాణనే బలిపీఠం చేసి.. మన బిడ్డల చేతికే కత్తి ఇచ్చి.. సింగరేణిని బలిచ్చే తంతుకు అంకురార్పణ జరిగింది. వందేండ్ల సంస్థ భవిష్యత్తును చీకట్లోకి నెట్టి.. వేల మంది కార్మికుల పొట్టగొట్టే దుష్ట క్రతువుకు అటు కేంద్ర బొగ్గు మంత్రిగా మన బిడ్డే.. ఇటు డిప్యూటీ సీఎంగా మన బిడ్డే దగ్గరుండి రతి (క్షుద్ర ముగ్గు) పోశారు. తెలంగాణ సమాజానికి కోటి కాంతులిచ్చే నల్ల బంగారు సిరుల గనికి ఎగబడి మరణశాసనం రాస్తుంటే.. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా సింగరేణి జనులు ఆందోళనలు, నిరసనలు చేయాల్సిన సమయం. కానీ, పాలకులు తెలివిగా దృష్టి బందనం చేశారు. కేంద్రం మౌఖిక ఆదేశమే అందిందో.. రాజ్య పన్నాగంలో భాగమో ఏమో! కానీ, స్వయంగా ముఖ్యమంత్రే సీన్‌లోకి వచ్చి రాష్ట్ర ప్రజల దృష్టి పోచారం శ్రీనివాసరెడ్డి ఇంటి మీదికి మళ్లించారు. అక్కడ మహాద్భుతమేదో జరుగబోతున్నట్టు సీన్ క్రియేట్ చేశారు. 'జన్మలో మిమ్మల్ని మరువం సార్.. ప్రాణం ఉన్నంత వరకు మీరే మా నాయకుడు సార్.. ఇంకొకరు లేరు' అని గుండె మీద ఒట్టేసి చెప్పిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి.. ఎద మీద తన్ని కాంగ్రెస్ గోడ దూకిన తీరుపై మీడియా ఫోకస్ పెట్టిన వేళ.. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి అప్రతిహతంగా సింగరేణి గనులను వేలం వేసే క్రతువును పూర్తి చేశారు.స్వరాష్ట్రం తెలంగాణ రైతు ఆత్మహత్యల మాగాణి. బోరుబాయిల కింది వ్యవసాయం. కరెంటు ఉంటేనే పంట. లేకుంటే తంటా. సాగు చేయకపోతే మానం పోతది.. సాగు చేస్తే పాణం పోతది అన్నట్టు ఉండేది రైతు పరిస్థితి. 2014లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం%% తెలంగాణలో 898 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అంతకుముందు ఏడాది అంటే 2013లో 822 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలోనే మనది రెండో స్థానం. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో 53.1 శాతం మంది చిన్నకారు, 14.5 శాతం మంది సన్నకారు రైతులే. ఇందులో 66 శాతం మంది కుటుంబ భారాన్ని మోసే 30-60 ఏండ్లవారే. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో 'మా వనరులు మాగ్గావాలె' అని కొట్లాడి తెలంగాణ తెచ్చిన సారే కొలువు కూటాల మీది కి వచ్చిండు. సాగు మీద, రైతుల సావుల మీద ఆలోచన చేసిండు. ఎక్కడ కరెంటు దొరుకుతుందో అన్వేషణ చేసిండు. రైతుల మోముల్లో వెలుగులు నింపిండు.ఒక్క వ్యవసాయమే కాదు, నిన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఎక్స్‌రే, స్కానింగ్ వార్డుల్లో కరెంటు పోయినట్టే నాడు రాష్ట్రమంతటా కరెంటు కోతలుండేవి. కాన్పు చేస్తున్నప్పుడు, ఆపరేషన్లు చేస్తున్నప్పుడు కరెంటు పోయి అవస్థలు పడటం ప్రతి తెలంగాణ పౌరునికి అనుభవమే. పరిశ్రమల్లో పవర్ హాలీడే అని.. ఐటీ సెక్టార్‌లో పవర్ కట్ అని.. సింగిల్ ఫేజ్, డబుల్ ఫేజ్, త్రిబుల్ ఫేజ్ అని కరెంటులో ఎంత దరిద్రం ఉన్నదో అంత అనుభవించినం. అటువంటి గుడ్డికాలం నుంచి వార్ మోడ్‌లో తెలంగాణకు వెలుగుదారి చూపిన దార్శనికుడు కేసీఆర్. ఛత్తీస్‌గఢ్ కరెంటు యూనిట్‌కు రూ.3.90 లెక్కన ఒప్పందం చేసుకుంటే.. ట్రాన్స్‌మిషన్ లైన్‌ఛార్జీలు కలిపి యూనిట్‌కు రూ.5.64 దాకా ఖర్చయ్యిందట. ఇది అవినీతి అని విచారణ పూర్తి కాకముందే కమిషన్ తీర్పు లీకులు ఇస్తున్నది. 'కొన్న కరెంటును చేత పట్టుకరాకుండా కరెంటు తీగల మీద ఎందుకు తెచ్చింద్రు' అన్నట్టుగా సాగుతున్నదీ విచారణ తీరు.ఇదే కాలంలో పక్క రాష్ట్రం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు యూనిట్‌కు రూ 6.75 చొప్పున కొనుగోలు చేసినట్టు నివేదికలు చెప్తున్నాయి.2023 ఆగస్టు నుంచి నవంబర్ వరకు ప్రపంచవ్యాప్తంగా బొగ్గు నిల్వలు పడిపోయినప్పుడు.. విద్యుత్తు ఉత్పత్తి స్తంభించింది. పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు యూనిట్‌కు రూ.10 ధర కట్టిస్తమని డబ్బులు పట్టుకొని తిరిగింద్రు. దొరికిన దగ్గర కొన్నరు. రూ.3కే దొరికే కరెంటును రూ.10కు కొన్నరు కాబట్టి రూ.7 అవినీతి జరిగిందంటే సమ్మతమేనా?నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం 2022లో అత్యధికంగా 4,248 మంది రైతులు, రైతు కూలీల ఆత్మహత్యలతో మహారాష్ట్ర ముందు వరుసలోనే ఉండగా.. తెలంగాణ అతి తక్కువ రైతు ఆత్మహత్యలతో చిట్టచివరన నిలిచింది. అప్పులు తీరడంతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నరు. వ్యవసాయిక విప్లవంతో ఏడాదికి సగటున 650 నుం చి 700 మంది రైతు ఆత్మహత్యలు కేసీఆర్ ఆపగలిగారు. కనిష్టంగా ఎనిమిదేండ్ల కాలా న్ని పరిగణనలోకి తీసుకుంటే 5400 మంది రైతుల ప్రాణాలు దక్కినయి. యూనిట్ ధర మీద లాభనష్టాల లెక్కలు కడుతున్న విచార ణ కమిషన్.. రైతు ప్రాణం ఖరీదుకు లెక్కలు వేయాలి కదా?

## ఫ్లైయాష్ తరలింపులో అక్రమాలు

### దేవుడి ముందు పొన్నం ప్రమాణం చేయాల్సిందే

### ఇంట్లోనే ప్రమాణం చేసి సవాల్ చేసిన పాడి కౌశిక్ రెడ్డి

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడ్డాడంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ముందుగా తాను ఎలాంటి అవినీతి చేయలేదని పేర్కొంటూ తడి బట్టలతో దేవుడి ఫొటో ముందు పాడి కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. తాను ఎక్కడా ఒక్క అవినీతి చేయలేదని.. చేసే అవసరం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాలు విసిరారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అపోలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి తన నిజాయతీని నిరూపించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ఫ్లైయాష్ తరలింపు, ఓవర్‌లోడ్ లారీల నుంచి డబ్బులు తీసుకోలేదని దేవుడి మీద ప్రమాణం చేయాలన్నారు. ఒకవేళ నువ్వు రాకపోతే అన్ని స్కామ్‌లు చేసినట్లు, అక్రమంగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఒప్పుకున్నట్లేనని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇటీవల కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబు స్పందించారు. కౌశిక్ రెడ్డి ఎలాంటి అవినీతి చేయకపోతే చెల్పూరు హనుమాన్ టెంపుల్‌కు వచ్చి ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. ఈ సవాలును స్వీకరించిన కౌశిక్ రెడ్డి ఇవాళ చిల్పూరు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కౌశిక్ రెడ్డిని వీణవంకలోనే హౌస్ అరెస్టు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంది. ఈ క్రమంలో వీణవంకలోని తన ఇంట్లోనే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేసి తన నిజాయతీని రుజువు చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలకు ఇటీవల కంగ్రెస్ నేత ప్రణవ్ కౌంటర్ ఇచ్చారు. చెల్పూరు హనుమాన్ టెంపుల్ దగ్గరకు రావాలని సవాలు విసిరారు. ఈ సవాలును పాడి కౌశిక్ రెడ్డి స్వీకరించారు.

## ఆదాయపన్నును మంత్రులే చెల్లించాలి

### మధ్యప్రదేశ్ కేబినేట్ కీలక నిర్ణయం

**భోపాల్, అక్షిత ప్రతినిధి :**

మధ్యప్రదేశ్‌లోని భాజపా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మంత్రులు ఇకపై సొంతంగా ఆదాయపు పన్ను చెల్లించాల్సిందేనని సీఎం మోహన్ యాదవ్ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వమే ఆ భారాన్ని భరిస్తూ వస్తోంది. 1972 నుంచి ఈ నిబంధన అమల్లో ఉంది. మంత్రులకు చెల్లించే జీతం, ఇతర భత్యాలపై రాష్ట్ర ప్రభుత్వమే వారి తరఫున ఆదాయపు పన్ను చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో దాదాపు 52 ఏళ్ల తర్వాత ఈ నిబంధనకు కేబినెట్ చరమగీతం పాడింది. కేబినెట్ సమావేశంలో మంత్రి కైలాష్ విజయ వర్గీయ ఈ అంశాన్ని లేవనెత్తగా.. మంత్రులు సొంతంగానే ఆదాయపు పన్ను చెల్లించాలని సీఎం మోహన్ యాదవ్ సూచించారు. ఇందుకు కేబినెట్‌లో ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

# రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ

### అసలు రైతులకే భరోసా ఇవ్వాలని పలువురి అభిప్రాయం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఈ వానాకాలం సీజన్ నుంచి ప్రారంభించనున్న రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో మంగళవారం రాష్ట్రంలో 110 ని యోజకవర్గాల్లోని రైతువేదికల్లో వీడియో కాన్ఫ ఒన్స్‌ల ద్వారా అధికారులు అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆ నియోజకవర్గాల్లోని క్లస్టర్ల నుంచి రైతులను రైతువేదికలకు ఆహ్వానించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. చాలామంది రైతులు సన్న,చిన్నకారు రైతులకే రైతుబంధు అమలు చేయాలని, బడా రైతులకు చేయడం వల్ల తమకు నష్టం జరుగుతుందని తెలిపినట్లు సమాచారం. క్లస్టర్ల వారీగా సేకరించిన సమచారాన్ని నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న రైతుబంధు పథకం స్థానంలో 'రైతుభరోసా'ను అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'రైతుబంధు' నిబంధనలను మార్చి కొత్త మార్గదర్శకాలతో 'భరోసా'ను అమలుపరిచేందుకు కసరత్తు చేస్తోంది. రైతులు, వివిధ వర్గాలవారి అభిప్రా యాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా రైతుభరోసాపై నిర్ణయం తీసుకోవాలని ఇటీవలి మంత్రిమండలి సమావేశం తీర్మానించింది. అర్హులకు మాత్రమే ప్రజాధనం అందాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం రైతుభరోసా విధివిధానాలను ఖరారు చేయనుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సూచనలను మంత్రి వర్గ ఉపసంఘానికి అందజేస్తామని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన పేదలకే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రుణ మాఫీ, రైతుభరోసా అమలుపై భారాస నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని, వీటిని పారదర్శకంగా, ఆదర్శంగా అమలుచేయాలన్న ఉద్దేశంతోనే ఆలస్యమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని భారాస శ్రేణులకు హితవు పలికారు.

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పాటించలేదు

### రాహుల్ డిప్యూటి ప్రతిపాదనలపై చర్చ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఓం బిర్లా ఏకగ్రీవంగా ఎన్నికవుతారని అంతా భావించారు. కానీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తమ స్పీకర్ అభ్యర్థిగా కె.సురేశ్‌ను బరిలో దింపింది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఆ పదవికి రేపు ఎన్నిక జరగనుంది. అయితే లోక్‌సభ స్పీకర్ పదవి మీరు తీసుకోండి.. డిప్యూటీ స్పీకర్ పదవి మాత్రం ప్రతిపక్షానికి కేటాయించి పాత సంప్రదాయాన్ని కొనసాగించడంటూ బీజేపీ పెద్దల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపాదన చేశారు. రాహుల్ చెబుతున్న ఈ పాత సంప్రదాయంపై రాజకీయ వర్గాల్లో ఓ ఆసక్తికర చర్చ అయితే వాడివేడిగా నడుస్తుంది. దీనిపై కొందరు అధికార పార్టీ ఎంపిలు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ పాలిత లేదా ఇండియా కూటమి పాలిత రాష్ట్రాల్లో ఈ సంప్రదాయం ఎందుకు కొనసాగించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే బీజేపీ పెద్దల ముందు రాహుల్ గాంధీ పెట్టిన ఈ 'సంప్రదాయం' ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రంలో కానరావడం లేదనే ఓ చర్చ వైరలవుతుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, కేరళ అసెంబ్లీలలో అధికార పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలే స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లుగా కొనసాగుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలు తెలంగాణ, ఝార్ఖండ్‌లలో స్పీకర్‌గా ఆ పార్టీ వారే ఎన్నికయ్యారు. మరోవైపు ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్లు లేకపోవడం గమనార్హం. అలాగే పంజాబ్, ఢిల్లీలలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆయా రాష్ట్రాల అసెంబ్లీలలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు ఇద్దరు అధికార పార్టీకి చెందిన వారేనన్న విషయం అందరికీ తెలిసిందే. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో సైతం స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు ఇద్దరు హస్తం పార్టీకి చెందిన వారే కొనసాగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతున్న పాత సంప్రదాయం 'ఇండియా కూటమి' ఎలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడా లేదనే ఓ చర్చ సైతం హట్ హట్‌గా కొనసాగుతుంది.

## కెసిఆర్ ప్రోద్బలంతోనే ఎమ్మెల్యేల చేరిక

### బిజెపి నేత ఎన్‌విఎస్ ప్రభాకర్ ఆరోపణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ కనుసన్నల్లోనే ఆ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు జరుగుతున్నదని బీజేపీ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేసీఆరే కాంగ్రెస్‌లోకి పంపిస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లో 11 సార్లు ఢిల్లీకి వెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.సీఎం ఢిల్లీలోనే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారని సెటైర్ వేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా పాలనపై సీఎం రేవంత్? పట్టు సాధించలేదన్నారు. ఆరు నెలల కాలంలో మూకుమ్మడి బదిలీల పేరుతో ఐఏఎస్, ఐపీఎస్‌లను ట్రాన్స్?ఫర్ చేశారన్నారు. బదిలీలతో అధికారులు శాఖలపై పట్టు సాధించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. హత్యలు, లైంగికదాడులు జరుగుతుంటే సమీక్షించే నాథుడే లేరని ÷ర్? అయ్యారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం కొత్త ప్రయోగం చేస్తుందని విమర్శించారు. ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బ్లాక్ డే నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## అయోధ్య గర్భగుడిలో లీకేజీ నిజమే

### పై అంతస్తు పూర్తయితే సమస్య ఉండదన్న ఛైర్మన్

**అయోధ్య, అక్షిత ప్రతినిధి :**

అయోధ్య రామమందిరం గర్భగుడిలోకి పైకప్పు నుంచి నీరు కారుతున్నట్టు.. ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించిన క్రమంలో దీనిపై ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్ర స్పందించారు. లీకేజీ నిజమేనని అంగీకరించిన ఆయన..దీనికి డిజైన్ సమస్యలు కారణం కాదని వెల్లడించారు. ప్రస్తుతం నేను అయోధ్యలోనే ఉన్నాను. మొదటి అంతస్తు నుంచి వర్షం నీరు కారడాన్ని చూశాను. గురుమండపం నుంచి ఆకాశం కనిపిస్తుంది. శిఖర నిర్మాణం పూర్తయితే అది కవర్ అవుతుంది. ప్రస్తుతం మొదటి అంతస్తు నిర్మాణ పనుల్లో పురోగతి ఉంది. ఒకసారి ఆ పనులు పూర్తయితే అక్కడి పైపులు అన్ని మూసివేస్తాం. అలాగే గర్భగుడిలో ఎలాంటి డ్రైనేజీ తరహా నిర్మాణం లేదు' అని వెల్లడించారు. మొత్తం ఆలయ నిర్మాణ పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. శనివారం రాత్రి భారీ వర్షం పడటంతో లీకేజీ సమస్య బయటపడిందని, నీరు సరిగ్గా రామ్‌లల్లా విగ్రహానికి ఎదురుగా పూజారి కూర్చునే, వీఐపీలు దర్శనం చేసుకునే చోట కారుతోందని సత్యేంద్రదాస్ పేర్కొన్నారు.ఆలయ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆలయ ప్రాంగణం నుంచి వర్షపు నీరు పోయేందుకూ సరైన ఏర్పాట్లు లేవని.. ఈ సమస్యపై ఆలయ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ఏడాది జనవరి 22న రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను వైభవంగా నిర్వహించిన సంగతి తెలిసిందే.

## రాజ్యాంగ ప్రతులతో విపక్ష ఎంపిల ప్రమాణం

### దానినే పాటించిన రాహుల్, అఖిలేశ్ యాదవ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:18వ లోక్‌సభ తొలి సమావేశాలు కొత్త పార్లమెంట్ భవనంలో విపక్షాల ఆందోళనల నడుమ కొనసాగుతున్నాయి. ఈ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజు 280 మంది ఎంపీలు లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీలతో ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రమాణం చేయించారు. రెండోరోజైన మంగళవారం కూడా మిగిలిన ఎంపీలు ప్రమాణం చేసారు. అయితే, ఈ సమావేశాల్లో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రొటెం స్పీకర్ నియమించిన తీరుకు వ్యతిరేకంగా సమావేశాలు ప్రారంభం నుంచి విపక్ష కూటమి పార్టీల ఎంపీలంతా రాజ్యాంగ ప్రతులతో సభలో నిరసన తెలుపుతున్నారు. అదేవిధంగా రాజ్యాంగ ప్రతులతోనే ప్రమాణ స్వీకారం కూడా చేస్తున్నారు. పోడియం వద్దకు వెళ్లి ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా కూటమి పార్టీల ఎంపీలంతా ఇదే విధానాన్ని ఫాలో అవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కూడా రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రమాణం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ఆస్ట్రేలియా డ్యాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్..

అక్షిత ప్రతినిధి :

ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్ వీడ్కోలు పలుకనున్నట్లు ప్రకటించారు. 2025లో జరిగి ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటానని.. తన అవసరం ఉందనుకుంటే మాత్రమే ఆడుతానన్నాడు. వార్నర్ 2023లో వరల్డ్ కప్‌ను గెలిచిన జట్టు ఆసిస్ జట్టులో డేవిడ్ వార్నర్ సభ్యుడు. జట్టు తరపున అత్యధిక స్కోర్ సాధించిన ప్లేయర్ వార్నర్ కావడం విశేషం. ఈ మెగా టోర్నీలో 510 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు, రెండు సెంచరీలున్నాయి. వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో 500కు పైగా పరుగులు చేసిన మూడో ఆస్ట్రేలియన్ క్రికెటర్‌గా నిలిచాడు. వార్నర్ ఇప్పటికే టెస్ట్, వన్డే ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. తాజాగా టీ20ల నుంచి సైతం తప్పుకున్నట్లు ప్రకటించారు. రిటైర్మెంట్ అనంతరం జీవితాన్ని కుటుంబం కోసం కేటాయిస్తానని చెప్పాడు. కుటుంబానికి సమయాన్ని కేటాయించాల్సిన అవసరం వచ్చిందని.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు.



# ఎమ్మెల్యేలను చేర్చుకోవడం నీతిమాలిన చర్య

## రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

## పార్టీ మారిన వారిపై అనర్హత వేటు వేయాలి

## స్పీకర్‌ను టైమ్ కోరినట్లు జగదీశ్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్న రేవంత్ తీరును ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎండగట్టారు.ప్రచారంలో నీతులు మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వంలోకి వచ్చాన నీతిమాలిన పనులు చేస్తున్నారని విమర్శించారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరడం నేరం. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టిచంపమన్నారు. రాజీనామా చేయకుండా ఇతర పార్టీల్లో చేరితే ఊళ్లనుంచే తరిమికొట్టమన్నారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డినే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఏ ఎమ్మెల్యేనైనా రాజీనామా చేయకుండా పార్టీ ఫిరాయిస్తే.. రాళ్లతో కొట్టించే బాధ్యత తీసుకుంటా అన్నది మీరే. అందుకే జవాబు చెప్పాల్సింది కూడా మీరే అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ ప్రశ్నించారు. ఇదిలావుంటే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు కావాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చట్టం ప్రకారం డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి సభ్యత్వాలు రద్దు కావాలి. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇచ్చేందుకు స్పీకర్‌ను సమయం కోరాం. వెసులుబాటు చూసుకొని సమయం ఇస్తానని స్పీకర్ చెప్పారు. స్పీకర్ న్యాయంగా సమయం ఇస్తారని ఆశిస్తున్నాం. అనర్హత పిటిషన్లపై ఈ నెల 27న హైకోర్టులో విచారణ ఉంది. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను వంచిస్తోంది. రాహుల్ కాంగ్రెస్‌ది ఒక విధానం.. రేవంత్ కాంగ్రెస్‌ది మరో విధానం. గత పదేండ్లలో ఫిరాయింపులను ప్రోత్సహించింది బీజేపీ. బీజేపీకి తోకగా తెలంగాణ పీసీసీ వ్యవహరిస్తోంది అని జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ, జగిత్యాల ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలుపొందారు. వీరిద్దరిని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరిపై గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## రేవంత్‌రెడ్డివి గోబెల్స్ ప్రచారాలు

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత వినోద్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ గోబెల్స్ ప్రచారాలు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ ఊరుకోం అని రేవంత్‌నను వినోద్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సైనిక్ స్కూల్ కోసం కేసీఆర్ ఎంతో ప్రయత్నించారు. కేసీఆర్ రాసిన లేఖలన్నీ ఇప్పటికీ ఉన్నాయి. సైనిక్ స్కూల్ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కేంద్రం షరతులు పెట్టింది. రేవంత్ రెడ్డి మాపై నిందలు వేయడం దుర్మార్గం. నిరుద్యోగులను రెచ్చగొట్టి ఓట్లు దండుకున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోం. సైనిక్ స్కూల్ కోసం కొట్లాడాం.. సాధించాం. డిఫెన్స్ భూముల కోసం కేటీఆర్ ఎంతో శ్రమించారు. మా కృషితో వచ్చిన భూములను మీ గొప్పలుగా చెప్పుకున్నారు. మేం చేసిన శ్రమంతా మినిట్స్ బుక్స్‌లో ఉంటుంది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

# కిర్రాక్ ఐపీవో షో

## జనవరి మొదలు పబ్లిక్ ఇష్యూకు 37 సంస్థలు

## 32,000 కోట్ల సమీకరణ

## 17 ఏండ్లలో ఇదే అత్యుత్తమ రికార్డు

ముంబై, అక్షిత ప్రతినిధి :

ఈ ఏడాది సెకండరీ మార్కెటే కాదు.. ప్రైమరీ మార్కెట్ కూడా దుమ్మురేపింది. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీలు సరికొత్త స్థాయిల్లో కదలాడుతున్నాయి. మరోవైపు స్టాక్ మార్కెట్లలోకి రికార్డు స్థాయిలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపీవో) వచ్చేస్తున్నాయి. ఎంతలా అంటే గడిచిన 17 ఏండ్లలో ఇదే అత్యుత్తమ ప్రథమార్ధం (జనవరి–జూన్)గా నిలిచింది. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటిదాకా 37 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. ఇందులో కో–వర్కింగ్ స్పేస్, ఫర్నీచర్ రిటైలింగ్, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వంటి కంపెనీలూ ఉండటం విశేషం. ఇవన్నీ కలిసి దాదాపు రూ.32,000 కోట్ల నిధులను సమీకరించడం గమనార్హం. ఈ వారంలోనే మూడు ఐపీవోలు ముగిశాయి.

### 2007 తర్వాత..

2007 ప్రథమార్ధంలో గరిష్ఠంగా 54 సంస్థలు దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఐపీవోల ద్వారా ప్రవేశించాయి. నాడు అవి సమీకరించిన నిధులు రూ.20,833 కోట్లు. మళ్లీ ఆ తర్వాత ఇప్పుడే ఆ స్థాయిలో కంపెనీలు ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చాయి. అయితే 2022 జనవరి–జూన్‌లో 16 సంస్థలే వచ్చినా రూ.40,311 కోట్ల నిధుల సమీకరణ జరిగింది. ప్రభుత్వ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ఐపీవో కలిసొచ్చింది. ఈ ఒక్క పబ్లిక్ ఇష్యూ విలువే రూ.21,000 కోట్లు. ఇది గనుక లేకపోతే ఐపీవో మార్కెట్‌లో 6 నెలల్లో సమీకరించిన నిధులపరంగా ఈ ఏడాదే అత్యుత్తమం. ఇక గత ఏడాది ప్రథమార్ధంతో పోల్చితే ఈ ఏడాది ఫండింగ్ నాలుగు రెట్లు ఎగిసింది. దేశ, విదేశీ మదుపరుల మద్దతే ఇందుకు కారణం. స్టాక్ మార్కెట్ల రికార్డు లాభాలూ కారణమే. ఈ లాభాలకు ఆకర్షితులయ్యే మరిన్ని సంస్థలు ఐపీవోలకు సిద్ధమైనట్టు మార్కెట్ నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. పైగా గతంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఏ ఏడాది ప్రథమార్ధంలోనూ ఈసారి నమోదైనదాంట్లో నాల్గో వంతు కూడా పబ్లిక్ ఇష్యూలు, నిధుల సమీకరణ జరుగలేదు.

### క్యూలో మరికొన్ని..

హ్యుందాయ్ ఇండియా, స్విగ్గీ, ఓలా తదితర ప్రముఖ సంస్థలన్నీ ఐపీవోలకు క్యూ కట్టాయి. ఇందులో హ్యుందాయ్ పబ్లిక్ ఇష్యూ దేశ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్దది కానుండటం గమనార్హం. ప్రస్తుతం ఎల్ఐసీ పేరిట ఉన్న భారీ ఐపీవో రికార్డూ చెరిగిపోనున్నది. అయితే వచ్చే నెల రాబోయే కేంద్ర బడ్జెట్.. ఐపీవోల దూకుడుకు కాస్త బ్రేకులు వేయవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఈ ఏడాదిలో ఇప్పటిదాకా సెన్సెక్స్ 6.8 శాతం, నిఫ్టీ 8.1 శాతం పుంజుకున్నాయి. ఇక 20 శాతానికిపైగా నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, 20.5 శాతం మేర స్మాల్‌క్యాప్ 100 పెరిగాయి. స్టాక్ మార్కెట్లలో కొత్తగా లిస్టింగైన కంపెనీలూ.. మదుపరులకు ఆకర్షణీయ రాబడులనే అందిస్తున్నాయి. బీఎస్ఈ ఐపీవో సూచీ ఈ ఏడాది 21.8 శాతం ఎగబాకింది. నిధుల సమీకరణలో ఆర్థిక రంగ సంస్థలదే నాల్గో వంతు (రూ.7,879 కోట్లు) వాటాగా ఉన్నది.దేశీయ సంస్థలు, కుటుంబ వ్యాపారస్తులు, అపర కుబేరుల (హెచ్ఎన్ఐ) వద్ద కావాల్సినంత నగదు నిల్వలున్నాయి. దీంతో పబ్లిక్ ఇష్యూలకు విశేష ఆదరణ లభిస్తున్నది. దీన్నిచూసి మరిన్ని సంస్థలు ఐపీవోలకు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది ఇలాగే సాగితే సరికొత్త రికార్డులు ఖాయం.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## పన్ను రిబేటు పెంచాలి

### ఉద్యోగుల కోసం ట్రేడ్ యూనియన్ల డిమాండ్

### పాత పెన్షన్ పథకాన్నే అమలు చేయాలి

### కేంద్ర ఆర్థిక మంత్రితో ముందస్తు బడ్జెట్ చర్చలు

న్యూఢిల్లీ, వేతన జీవుల కోసం పన్ను రిబేటును పెంచాలని ట్రేడ్ యూనియన్లు కోరుతున్నాయి. ముందస్తు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం కేంద్ర ఆర్థిక శాఖ మ్రంతి నిర్మలా సీతారామన్‌తో వివిధ వాణిజ్య, వర్తక సంఘాల నాయకులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తమ జీతం, గ్రాట్యుటీలపై ఇప్పుడున్న ఆదాయ పన్ను (ఐటీ) రిబేటు సీలింగ్ పరిమితిని భారీగా పెంచాలన్నారు. అలాగే 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని, కొత్త పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్)ను రద్దుచేసి.. పాత పెన్షన్ పథకాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలన్న తదితర డిమాండ్లనూ మంత్రి వద్ద వినిపించారు. వచ్చే నెల పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సంవత్సరానికి (2024–25)గాను పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారన్నది తెలిసిందే.

#### ప్రైవేటీకరణ వద్దు

ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల ప్రైవేటీకరణను కేంద్రం ఆపాలని కూడా ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్లు విజ్ఞప్తి చేశాయి. ఏటా పెద్ద ఎత్తున పీఎస్‌యూల్లో వాటాలను ఉపసంహరిస్తున్న మోదీ సర్కారు.. అందుకోసం లక్ష్యాలను పెట్టుకొనిమరీ ముందుకెళ్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఎయిర్ ఇండియా వంటి సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అమ్మేసిన సంగతీ విదితమే. కాగా, అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కూలీల కోసం ఓ సామాజిక భద్రతా నిధిని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, నెలనెలా కనీసం రూ.9,000 పెన్షన్‌తోపాటు ఇతరత్రా వైద్య, విద్య ప్రయోజనాలను దానిద్వారా అందించాలని కూడా తమ మెమరాండంలో మంత్రికి యూనియన్లు సూచించాయి.

#### ఈవీలపై జీఎస్టీ హేతుబద్ధం చేయాలి

విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ)పై జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరించాలని ఆటో కంపోనెంట్స్ ఇండస్ట్రీ సంఘం (ఏసీఎంఏ) కేంద్ర ఆర్థిక, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖలకు సమర్పించిన సిఫార్సుల్లో కోరింది.

## నేడు కలెక్టరేట్ ముందు పంచాయతీ ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయండి...! జేఏసీ మండల నాయకులు కొమురవెల్లి శ్రీనివాస్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో బాగంగా ఈ నెల 28 (నేడు) జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు మండలం నుంచి అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులు తరలి రావాలని జేఏసీ నేత కొమురెల్లి శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం నుంచి పంచాయతీ సిబ్బందిని విముక్తి చేయాలని, ఎవరి కేటగిరీల వారిగా వారే విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా 51 జీవోను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కారోబార్లు, సిబ్బంది కాళ్ల ప్రభాకర్, నాగయ్య, టేకులపల్లి రాజు, శ్రీనివాస్, రాజిరెడ్డి, దయాకర్, కిష్టయ్య, లలిత, శ్యామల, శ్రీనివాస్, ఆన్వర్, బాబుగౌడ్, సురేశ్, శేఖర్, ఆశోక్, లచ్చుమ్మ, సుధాకర్, నర్సయ్య, సామెలు, సాయిబాబా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కీ,,శే,, పరుష కిషోర్ యాదవ్ జ్ఞాపకార్థం సందర్భంగా. నోటు బుక్స్ పంపిణీ...

**మేడ్చల్, అక్షిత బ్యూరో**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలలో మెట్కాన్ గూడెంకు చెందిన పరుష సత్యనారాయణ యాదవ్ కుమారుడు పరుష కిషోర్ యాదవ్ జాపుకార్థం సందర్భంగా మంగళవారం. శ్రీశైలం యాదవ్ తమ్ముడు కిట్టు జ్ఞాపకార్థం నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా స్కూల్ పిల్లలందరికి నోట్ బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సంజీవ్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, జగన్, అమీర్, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ అమ్మ మల్లమ్మ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని వివిధ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన- అరికట్టుటలో నా కర్తవ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలను మంగళవారం నిర్వహించారు. ఇందులో వివిధ పాఠశాలల విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు మిర్యాలగూడలో నిర్వహించబోయే ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ అనంతరం ప్రముఖులచే బహుమతులు అందజేయబడుతాయని ఆయన తెలిపారు.

## రైతులతో ముఖా ముఖి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణం మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకుతో ముఖాముఖి రైతు భరోసా గురించి అభిప్రాయాలు సేకరించారు. రైతు వేదికలోని రైతులందరి అభిప్రాయాలను రాతపూర్వకంగా తీసుకున్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి, మాడుగుల పల్లి, వేములపల్లి, మండలాల వ్యవసాయ అధికారులు సైదా నాయక్, బుష్యేంద్రమణి, మిర్యాలగూడ డివిజన్ వ్యవసాయ విస్తర్ణాధికారులు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డివిజన్ రైతులు పాల్గొన్నారు.

# సమాఖ్య స్ఫూర్తికి చిహ్నంగా రేవంత్

### సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన తీరు

### ముగ్గురు కేంద్ర మంత్రులతో భేటీ

### వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి..

### లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరైన రేవంత్

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపీకైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను కలిసి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో తొలి రోజైన సోమవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ఎలివేటెడ్ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల బదలాయించాలని కోరారు. నాడు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ మంత్రి పలు ప్రాంతాల్లో భూముల బదలాయింపునకు అంగీకరించడంతో నగరంలో పలు ఎలివేటెడ్ కారిడర్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుత పర్యటనలో మరో 2,450ఎకరాల భూముల బదలాయింపు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి దక్కితే నగరంలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సుగమమవుతుంది. అనంతరం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)-పీఎంఏవై (యూ) కింద కేంద్రం ఇళ్లను మంజూరు చేస్తున్నందున, తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పీఎంఏవై (యూ) కింద గ్రాంటుగా తెలంగాణకు రావల్సిన రూ.784,88 కోట్ల బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.





**మూసీ రివర్ ఫ్రంట్... మెట్రో రైలు..**

హైదరాబాద్ నగరానికి ఒకనాడు జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. మూసీ కాలుష్యంతో నగరంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్‌కు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే లండన్‌లో థేమ్స్ నది రివర్ ఫ్రంట్‌ను పరిశీలించారు. మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానికులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దుతామని, ఇందుకు సహకరించాలని కోరారు. నగరంలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. పాతబస్తీ మీదుగా మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో ఆయన చర్చించారు. ఈవిషయంలో తమకు చేయూతనివ్వాలని కోరారు.

**వరంగల్.. కరీంనగర్ సమస్యలపైనా...**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని పొడిగించాలని కేంద్ర మంత్రిని కోరారు.

**ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రాబట్టేందుకు కృషి....**

తెలంగాణలో ప్రజారోగ్య రంగంపై తమ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రెండో రోజైన మంగళవారం కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**లోక్‌సభలో....**

లోక్‌సభలో మంగళవారం జరిగిన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి గెలుపొందినా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా లోక్‌సభలో పోరాడాలని ఎంపీలకు సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు వేరు, రాష్ట్ర ప్రయోజనాలు వేరు అనే గుర్తించి ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు పార్లమెంట్‌ను వేదికగా చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు.

# రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళతాం: భట్టి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులతో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌలి శాఖల అధికారులతో వార్షిక బ్జడెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు. అనంతరం మీడియాతో ఈ సమీక్షలో చర్చించిన విషయాలను మీడియాకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.



ప్రజాభిప్రాయ సేకరణ చేద్దామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిలిపివేసిన వ్యవసాయ పథకాలు ఏంటి.. అందుకు గల కారణాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటల భీమాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు. రాబోయే సీజన్‌కు పంటల భీమాకు సంబంధించి పిలవాల్సిన టెండర్లపై చర్చించారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వ్యవసాయ కళాశాలలు, ఇప్పటికీ కళాశాలలు లేని జిల్లాల వివరాలను డిప్యూటీ సీఎం సమావేశంలో తీసుకున్నారు.

# జూబ్లీహిల్స్‌లో వరుస అగ్ని ప్రమాదాలు

### క్లాత్ షోరూమ్‌లో మంటలు..ఆర్పిన ఫైర్ సిబ్బంది

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. మంగళవారం ఒక్కరోజే జూబ్లీహిల్స్‌లో రెండు చోట్ల అగ్నిప్రమాదం జరిగింది. మంగళ వారం సాయంత్రం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36 లో పోలీస్ స్టేషన్ కు ముందున్న ఫ్యాబ్ ఇండియా క్లాత్స్ షో రూమ్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షో రూం గోదాం నుండి దట్టమైన పొగలు అలముకున్నాయి.మంటలు భవనం మొత్తం వ్యాపించాయి.దీంతో జనం పరుగులు పెట్టారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలా నికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. షోరూంలో పనిచేస్తున్న 50 మందికి పైగా సిబ్బంది సురక్షితంగా బయట పడ్డారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ లోని జర్నలిస్టు కాలని బస్టాప్ ఎదురుగా ఉన్న భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు చూసి భయభ్రాంతులకు గురైన జనం బయటకు పరుగులు తీశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకని మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ వల్ల పార్కింగ్ ఏరియాలో మంటలు చెలరేగి ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఏరియాను భవనం ఓనర్స్ స్టోర్ రూమ్ గా వాడుతున్నట్టు తెలుస్తుంది.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పాత్రల సృష్టితో నాగ్ మాయ

## కల్కి పాత్రల చిత్రీకరణపై సర్వత్రా ఆసక్తి






ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' విడుదలకు సిద్ధం అయిన వేళ సర్వత్రా ఇప్పుడు ఈ చిత్ర విశేషాలపైనే చర్చ సాగుతోంది.. అమితాబ్ బచ్చన్, దీపిక పదుకొణె, కమల్‌హాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ క్రమంలో 'కల్కి'లోని కీలక పాత్రలు వేటి పాత్రిపదికగా తీసుకుని నాగ్ అశ్విన్ డిజైన్ చేసుకుని ఉంటారన్న ఆసక్తి నెలకొంది. శ్రీమహా విష్ణువు పదో అవతారం 'కల్కి'గా అవతరించే ఇతివృత్తాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రంగా తీర్చిదిద్దారు. కల్కి అవతరించడానికి ముందు అంటే, 2898 ఏడీలో జరిగే పరిణామాలతో ఫిక్షనల్ కథగా ఈ చిత్రం సాగుతుంది. ఈ కథకు మహాభారతంలో అశ్వత్థామ పాత్రను కలుపుతూ డిజైన్ చేసుకున్నారు. భారతంలో అత్యంత శక్తిమంతమైన పాత్ర అశ్వత్థామ. దీనిని బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ పోషిస్తున్నారు. నుదుటున మణితో పుట్టిన ఆయనకు ఆకలి దప్పులు, మరణం లేవు. ఉత్తర గర్భాన్ని విచ్ఛిత్తి చేసిన కారణంగా కృష్ణుడి శాపం ఇవ్వడంతో శారీరక రోగాలతో బాధపడుతూ కలియుగాంతం వరకూ జీవించాల్సి వస్తుంది. అయితే, 'కల్కి' అవతార ఆవిర్భావానికి అశ్వత్థామ సాయం ఏంటనేది ఆసక్తిగా చూపించనున్నారు. గర్భిణి అయిన దీపిక పదుకొణె పాత్రను కాపాడటం కోసం అశ్వత్థామ పోరాటం చేస్తున్నాడన్నది ప్రచార చిత్రాల ద్వారా అర్థమవుతోంది. ప్రభాస్ ఇందులో భైరవ అనే బౌంటీ హంటర్ పాత్రలో నటిస్తున్నారు. ఈ పాత్రను కూడా పురాణాల నుంచి తీసుకుని డిజైన్ చేసుకున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. భైరవుడు అంటే శివుడి అంశ. ఆయన ఆవిర్భావం కూడా విచిత్రంగా ఉంటుంది. పరమ శివుడికి ఐదు ముఖాలు (తత్పురుష, అఘోర, సద్యోజాత, వామదేవ, ఈశాన) ఉంటాయి. బ్రహ్మ దేవుడికి కూడా ఒకప్పుడు ఐదు ముఖాలు ఉండేవి. శివుడి మాదిరిగానే తనకూ ఐదు తలలు ఉన్నాయని, తాను పరబ్రహ్మంతో సమానమని ఎవరినీ లెక్క చేయకుండా గర్వం తలలకెక్కి అహంకరించాడు. ఒకరోజు నిండు సభలో పరమశివుడిని తన కాళ్లకు నమస్కారం చేయమని అడిగాడు. అప్పుడు శివుడి అంశ నుంచి ఆయనలా ఉండే భైరవుడు పుట్టి, బ్రహ్మ ఐదో తలను తన చేతి వేళ్లతో గిల్లేశాడు. ఆ గిల్లేసిన తల భైరవుడి చేతికి అంటుకుంది. దానిని



వదిలించుకునేందుకు లోకాలన్నీ తిరిగినా సాధ్యం కాలేదు. చివరకు శ్రీమహావిష్ణువు సూచన మేరకు కాశీకి రాగానే చేతికి అంటుకున్న తల కిందపడి ముక్కలైంది. వెంటనే ప్రత్యక్షమైన కాశీ విశ్వనాథుడు భైరవుడిని ఆ క్షేత్రానికి పాలకుడిగా చేశాడు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు, యానిమేషన్ సిరీస్ చూస్తే భైరవకు కాశీ ఆనుపానులు మొత్తం తెలుసు. కాశీలో ఉండే ప్రతి ఒక్కరికీ భైరవతో పరిచయమే అన్నట్లు 'భైరవ అండ్ బుజ్జి' యానిమేషన్ సిరీస్‌లోనూ చూపించారు. అశ్వత్థామలాంటి శక్తిమంతమైన వ్యక్తిని కూడా ఎదుర్కొనే బలమున్న పాత్రగా దాన్ని నాగ్ అశ్విన్ తీర్చిదిద్దారు. కాంప్లెక్స్‌కు వెళ్లడమే భైరవ లక్ష్యంగా చూపించినా, పుట్టబోయే 'కల్కి'ని రక్షించే వ్యక్తిగానూ మారే అవకాశం ఉంది. ఎందుకంటే అశ్వత్థామ చేతిలో ఉన్న కర్రలాంటి ఆయుధం ఆ తర్వాత భైరవ చేతిలో ఉన్నట్లు పోస్టర్స్‌లో చూపించారు. 'కల్కి 2898 ఏడీ'లో ప్రతినాయకుడు సుప్రీం యాస్కిన్ పాత్రను కమల్‌హాసన్ పోషిస్తున్నారు. ఆయన గెటప్, ఆహార్యం పూర్తి డిఫరెంట్‌గా ఉన్నాయి.




# రాజమౌళి, మహేశ్ బాబు కాంబో





త్వరలోనే పట్టాలకెక్కనున్నట్లు కీరవాణి వెల్లడి

మహేశ్ బాబు- రాజమౌళి కాంబోలో తెరకెక్కనున్న 'ఎస్ఎస్ఎంబీ 29' చిత్రానికి సంబంధించిన ఏ వార్త బయటకు వచ్చినా విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభం అవుతోందా? అని అటు మహేష్, ఇటు, రాజమౌళి ఫ్యాన్ ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు కీరవాణి ఓ అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ఇప్పటి వరకూ ఈ సినిమా సంగీత పనులు మొదలుపెట్టలేదు. ఈ వారమే స్టోరీ లాక్ అయింది. టెస్ట్ షూట్స్ జరుగుతున్నాయి.

# మరోమారు పోలీస్ ఆఫీసర్‌గా విజయశాంతి

నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్నది. ఈ మూవీలో అలనాటి స్టార్ హీరోయిన్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. వైజయంతీ ఐపీఎస్‌గా ఆమె ఇందులో కనిపించనున్నారు. సోమవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకు పౌరుషం వస్తుంది.. తనే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్ రామ్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సయీ మంజ్రేకర్ కథానాయిక



# వార్-2 మూవీపై భారీ అంచనాలు

టాలీవుడ్, బాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో గ్లోబల్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వార్ 2 ÷-లక్రైమాక్స్‌లో తారక్, హృతిక్ రోషన్ మధ్య స్టన్నింగ్ ఫైట్ సీక్వెన్స్ ఉంటుందన్ని ÷ట్ మాస్టర్ అనల్ అరసు ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతుండగా.. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది.వార్ 2 సినిమాకే హైలెట్‌గా నిలిచే ఓ సీన్ ఉందట. ఇంతకీ అదేంటో తెలుసా..? హృతిక్ రోషన్, తారక్ మధ్య వచ్చే హై స్పీడ్ బోట్ ఛేజ్ సీక్వెన్స్. భారత సినీ చరిత్రలో ఇదివరకెన్నడూ చూడని విధంగా.. మరణ మృదంగం వాయిస్తున్నట్టుగా ఒళ్లు గగుర్పొడిచేలా ఈ యాక్షన్ సన్నివేశం ఉండబోతుందని బీటౌన్ సర్కిల్‌లో ఓ వార్త హాట్ టాపిక్‌గా మారింది.

# చిరంజీవితో హరీష్ శంకర్ డైరెక్షన్

సిల్వర్ స్క్రీన్‌పై కొన్ని కాంబినేషన్స్ రాబోతున్నాయంటే క్రేజ్ మామూలుగా ఉండదు. అలాంటి కాంబో మెగాస్టార్ చిరంజీవి -హరీష్ శంకర్. చాలా రోజుల క్రితమే ఈ ఇద్దరు ఓ సినిమా చేయబోతున్నారంటూ నెట్టింట వార్త తెరపైకి వచ్చిందని తెలిసిందే. అయితే మళ్లీ ఎలాంటి అప్‌డేట్ బయటకు రాలేదు. తాజాగా చిరు ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. హరీష్ శంకర్ ఇటీవలే చిరంజీవికి డ్రాఫ్ట్‌ను వివరించగా.. ఓకే చెప్పాడట. అంతేకాదు ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మించనుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే విషయాన్ని త్వరలోనే ప్రకటించనున్నారట మేకర్స్. చిరంజీవి ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విశ్వంభర. మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వంభర తర్వాత చిరంజీవి ప్రకటించబోయే కొత్త సినిమా ఇదే అవనుందని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు అభిమానులు





# మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం/ అక్షిత బ్యూరో :



మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు. జూన్ 26 న మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కారించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు మండలాలలోని పాఠశాలలు కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు యువకులు విద్యార్థులు కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు అధిక సంఖ్యలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా ముస్లింలపై జరిగే దాడులను తీవ్రంగా పరిగణించి దాడులకు పాల్పడే వారిని శిక్షించాలి

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

దేశవ్యాప్తంగా ముస్లింలపై జరిగే దాడులను తీవ్రంగా పరిగణించి దాడులకు పాల్పడే వారిని శిక్షించాలని భారత్ ముక్తి మూర్చ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ బహుజన ముక్తి పార్టీ కార్యదర్శి ధారావత్ నవీన్ నాయక్ మైనార్టీ నేత ఖమ్మం ఎంపి కాంటెస్ట్ అభ్యర్థి షేక్ రసూల్ లు పాల్గొన్నారు. గత దశాబ్దంలో భారతీయ జనతా పార్టీ యొక్క కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో దేశవ్యాప్తంగా ముస్లింలపై అన్యాయంగా దౌర్జన్యాలు నిరంతరం పెరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా మాంబ్లించిన్ పేరుతో నకిలీ గోహత్య పేరుతో లవ్ జిహాద్ పేరుతో పోలీసుల అదుపులో బలవంతపు రైళ్లలో హత్యలు జరుగుతున్నాయి. బుల్డోజర్లు నడుపుతూ ముస్లింల ప్రార్థనా స్థలాలు దుకాణాలు ఇళ్లు నివాసాలను ధ్వంసం చేసే పని దేశంలోని మతోన్మాద సంస్థల ద్వారా ప్రస్తుత ప్రభుత్వాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో నివసించే పౌరుల ప్రాణ ఆస్తి భద్రత మరియు స్థాపనకు రక్షణ కల్పించడం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల బాధ్యత అయితే గత దశాబ్ద



కాలంగా బుల్డోజర్లు పెద్ద ఎత్తున 70 వాహనాలను ఉపయోగిస్తున్నాయి. నోటీసులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు లేకుండా 80 ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్న ప్రజల నివాసాలు ఇళ్లను కూల్చివేస్తోంది. కొన్ని చోట్ల కోర్టు నిర్ణయాలను ఆదేశాలను కూడా పట్టించుకోకుండా పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అమానుషమైన చర్యలు తీసుకుంటున్నారు. నేడు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత మూడు వారాల్లోనే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మూకుమ్మడి హత్యలు అమాయక ముస్లింల ఇళ్లు మరియు నివాసాలను ధ్వంసం చేయడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇందులో కొన్ని ప్రధాన సంఘటనలు ఇలా ఉన్నాయి. జూన్ 19 2024న ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో 35 సంవత్సరాల వయస్సు గల మహ్మద్ ఫరీద్ రాత్రి 10:15 గంటలకు యథావిధిగా హెూటల్ నుండి రోటీ తయారు చేసి తన ఇంటికి తిరిగి వస్తుండగా ప్రధాన నిందితుడు అంకిత్ వష్ణయ చిరాగ్ వర్షియా సంజయ్ వష్ణయ రిసావ్ పటక్ మోను పటక్ అనుజ్ అగర్వాల్ పండిట్ విజయ్‌గర్ వాలా కమల్ బన్సల్ డింపీ అగర్వాల్‌లతో పాటు వారి సహచరులు 50 నుండి 80 మంది దాడి చేశారు. వెర్రితలలు వేసిన గుంపు చనిపోయే వరకు కనికరం లేకుండా కొట్టడం కొనసాగించిన వారిని నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని పెర్కవేడు గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం రోజు పరిశీలించారు. మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని ఆమె లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విధుల కంటి రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు కాంగ్రెస్ నాయకులు సుతారి యాదగిరి పుల్లూరు దామోదర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయున్ని ప్రశంసించిన ఎమ్మెల్యే



రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని కొత్తూరు పాఠశాలకు జూన్ 5వ తారీఖున పొల్యూషన్ బోర్డ్ వారు గ్రీన్ ఛాంపియన్ స్టేట్ ఫస్ట్ అవార్డును అందజేసినందుకుగాను మంగళవారం రోజు పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి మెమెంటో సన్మాన పత్రం ను అందజేస్తూ అభినందనలు తెలియజేశారు పాఠశాల ఆవరణ అంతా వీక్షించి మొక్కలను బాగా నాటినందుకు ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

# అక్రమంగా ఇసుక , మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు ..తాసిల్దార్ నరేందర్

మునుగోడు అక్షిత, ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెయింట్ టాక్సీ ద్వారా మాత్రమే ఇసుక తరలించాలని ట్రాక్టర్ల యజమాన్యానికి మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ఎం నరేందర్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి మరియు ఇసుక ఆన్లైన్ పర్మిషన్ ద్వారా మాత్రమే ఇసుక ట్రాక్టర్ల యజమాన్యం రవాణా చేయాలని వారికి సూచించారు లేనియెడల వాల్టా చట్టం ద్వారా కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూజ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, డాక్టర్ అసోసియేషన్ నాయకులు శ్రీను, రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీల అభివృద్ధి

## రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ...

జనగామ, అక్షిత ప్రతినిధి:



పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం నాడు, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషి చేసిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళికను రూపొందించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తాగునీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మతు, మొదలగు పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జూలై నెలలో అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్వాడీ టీచర్ల ద్వారా గుర్తించాలన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదలను గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. శారీరక, మానసిక వైకల్యం ్ర పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మంజూరైన సివిల్ పనులు, పెండింగ్ పనులు, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తాగునీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మతు, తదితర మౌలిక వసతుల కల్పనపై పూర్తి నివేదికను రెండు రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో వరల్డ్ మల్టీ బ్రాండ్ ప్రీమియం వర్క్ షాప్ ఓపెనింగ్ చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మంగళవారం రోజు న్యూ హఫీజ్పేట్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లో ఆటో వరల్డ్ మల్టీ బ్రాండ్ ప్రీమియం వర్క్ షాపును ముఖ్య అతిధిగా కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కస్టమర్లకు ఉత్తమ సర్వీసులు అందిస్తూ, మరిన్ని శాఖలుగా వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆటో వరల్డ్ మల్టీ బ్రాండ్ ప్రీమియం వర్క్ షాపు యాజమాన్యం అయిన సయ్యద్ ఇషాక్, మొహ్మద్ నవాజ్, సయ్యద్ మన్సూర్ లకి కార్పొరేటర్ హమీద్ పటేల్ శుభాభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో హమీద్ పటేల్ తో బాటుగా అజ్జు భాయ్, మొహ్మద్ ఇబ్రహీం, మొహ్మద్ మాస్కుద్, మొహ్మద్ సిద్దిక్, మొహ్మద్ అమీర్, మొహ్మద్ అజ్మత్, మొహ్మద్ మన్సూర్, మొహ్మద్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన సందర్భంగా అనాధపిల్లలకు అన్నదానం



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి ..

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, చందానగర్ మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి ల పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి లు చందానగర్ లోని అనాధ ఆశ్రమం లో అన్నదానం నిర్వహించారు. సమాజ సేవలో ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఇలా పిల్లలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


# బోర్వెల్ లారీపై నుండి పడి కార్మికుడు మృతి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



బోరు వెల్ లారీపై నుండి పడి కార్మికుడు మరణించాడు. బోటిరాంభాగల్ అతని అన్న పనిచేసే బోర్వెల్ రిగ్గు లారీపై వర్కర్ గా తన సొంత అన్న భువనేశ్వర్ భాగల్ ఇతర కూలీలతో పాటుగా పని చేస్తూ మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో బోర్ వేయుటకు లారీపై కూర్చుని వెళుతూ లారీ డ్రైవర్ భాషపాక శంకరయ్య లారీని నిర్లక్ష్యంగా నడపగా లారీ కుదుపునకు గురయ్యి లారీ బాడీపై కూర్చున్న బోటిరాం భాగల్ లారీ బాడీపై నుండి కింద మోద్దులపై పడిపోగా మోద్దుపేడు తలకు తగిలి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే చనిపోయినాడనీ మృతుని అన్న భువనేశ్వర్ భాగల్ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. మృతుడు ఛత్తీస్గఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లా జాంగూడ గ్రామానికి చెందిన ఒక నెల నుండి బోర్ బండిపై పని చేస్తూ మిర్యాలగూడ దగ్గర్లోని చింతపల్లి గ్రామంలో ఉంటున్నాడు. నిర్లక్ష్యంగా బోరు బండి లారీని నడిపిన డ్రైవర్ పై కేసు నమోదు చేశారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి...



మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్నాటి శివకుమార్ నాయి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంగళవారం. స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అభివృద్ధి డివిజన్ లోని స్మశాన వాటికలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో ప్రత్యేక దృష్టి తో దశదినకర్మ దినాలు క్షవరాలు చేసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన షెడ్ విషయమై చర్చించరు. పుప్పాల భాస్కర్ మాట్లడుతూ స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహకారంతో నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ నాయి బాలవీర్ నాయి, పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 26 జూన్ 2024 | పేజీలు : 8



## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వార్త 6లో

# అడ్డు గోడలు కట్టలేక అట్ట డబ్బాలు పెట్టి..





అదుపు తప్పితే యమలోకమే !

- ఆర్మూర్ నుండి ఆలూరు నందిపేట్ రోడ్ దృశ్యం
- వర్షాకాలం దారులు భద్రమేనా ప్రయాణికుల ఇబ్బందులు పట్టవా..
- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమా ? లేక..

వార్త 2లో



## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరండి

వార్త 8లో



## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వార్త 8లో



## సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

-ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి

వార్త 2లో

# రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి


సాంకేతిక సమస్యల వల్ల ప్రమాదాలు జరగొద్దు

జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్‌లో కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం నల్గొండ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ జరిగింది. రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు......మిగతా 3లో



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్ఐ

వార్త 8లో

# అడ్డుగోడలు కట్టలేక అట్ట డబ్బాలు పెట్టి..

### అదుపు తప్పితే యమలోకమే !

- ఆర్మూర్ నుండి ఆలూరు నందిపేట్ రోడ్ దృశ్యం

- వర్షాకాలం దారులు భద్రమేనా ప్రయాణికుల ఇబ్బందులు పట్టవా..

- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమా ? లేక..





**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్, ఆర్మూర్ నుండి ఆలూరు నందిపేట్ మార్గంలో ప్రతినిత్యం వేలాది వాహనాలు బస్సులు కార్లు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటాయి అయితే రోడ్ల పక్కనే బావులు. అలాగే కాలువలు ఉన్నప్పటికీ వాటి భద్రతను ఎవరు చూసే పరిస్థితి కనబడటం లేదు బావులకైతే కంచె కట్టి ప్రమాదాన్ని నివారించారు. ఆర్ అండ్ బి అధికారులు అయితే అదే మార్గం గుండా వెళ్తే ఆలూరు గ్రామం వచ్చే ముందు హెచ్పి పెట్రోల్ బంక్ ప్రాంతంలో మెయిన్ రోడ్ రోడ్డు సైడ్ వాల్ పడిపోయి రోజులు గడుస్తున్న వాటి నిర్మాణాన్ని మాత్రం చేయడం లేదు ఆర్ అండ్ బి అధికారులకు ఆ దృశ్యం కనిపిస్తలేదా ప్రజల ప్రాణాలు పోతే ఎంత ఉంటే ఎంత, అనే ధోరణి షష్టాంగ కనిపిస్తోంది. అది ఒక నీటిపారుదల కాలువ గతంలో కాలువకు ఇరువైపులా అడ్డుగోడలు నిర్మించారు. అయితే అవి ఈ మధ్యనే నాణ్యత లోపించి పడిపోయాయి వాటి స్థానంలో తిరిగి నిర్మాణం చేపట్టాల్సిన ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారు. అడ్డు గోడలు కట్టలేక అట్టి డబ్బాలు పెట్టి చేతులు దులుపుకున్న దృశ్యం మన కళ్ళకి కనిపిస్తుంది అక్కడ ఉండి చూస్తే ఆ కాలువ ఎంతో లోతైనదిగా కనిపిస్తుంది అదుపుతప్పి వాహనం ఆ కాల్వలోకి వెళ్తే మాత్రం ప్రాణాలతో బయటపడే పరిస్థితి కనిపించదు. వర్షాలు పడడంతో వాహనాలు అదుపుతప్పే ఆస్కారం ఉంది గనుక ఆర్ అండ్ బి అధికారులు ఆ కాలువ పైన అడ్డు గోడల నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడవలసిందిగా స్థానిక ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.



# సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-దోమలకు అవకాశం ఇవ్వొద్దు

-ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వర్షాకాలం వ్యాధులు ముసిరే సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంటూ కనీస జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్నికాపాడుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నిత్యం అప్రమత్తంగాఉండాలని ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ మార్పులు సంభవించి సీజనల్ వ్యాధులు వేగంగా ముసురు తాయని పేర్కొన్నారు.చిన్న పిల్లలు వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కునితీసుకునే ఆహారం తాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించా లన్నారు. నివశిస్తున్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కుంటూ చుట్టుపక్కల ఎక్కడా మురుగునీరు నిల్వ ఉ%శీ%డ కుండా చూసుకోవాలని కోరారు. బాక్టీరియా వైరస్ లు ఫంగస్ దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటినే తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు.

# నకిలీ విత్తనాలను విక్రయిస్తే కేసు నమోదు



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల విక్రయాల్లో ఫర్టిలైజర్ షాపుల డీలర్లంతా వ్యవసాయ శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి డీఏఓ పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు.మంగళవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్లను పరిశీలంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మీ ప్రాంతానికి అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.ఆయన వెంట ఏఓ సైదా నాయక్ ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా అభిప్రాయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట అక్షిత న్యూస్**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు రైతులు వివిధ గ్రామాల ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు గ్రామాల్లో ఉన్న సమస్యలు రైతుల ఇబ్బందులపై వారి అభిప్రాయాలు సేకరించారు పలు గ్రామాలకు చెందిన భూ సమస్యలు పలువురు ఎమ్మెల్యే ముందు విన్నవించుకున్నారు రామవరం గ్రామానికి చెందిన ఆకోజు సాంబయ్య గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు రామవరం గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం నుండి వరంగల్ డిపో నుంచి నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సు ప్రజా సౌకర్యార్థం ఉండేదని దాన్ని పునరుద్ధరించాలని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు స్పందించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

## – ఏటా వెయ్యి మందికి ఏఐ, రోబోటిక్స్‌లో అధునాతన శిక్షణ
## – రాష్ట్రంలో కొత్త ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నోయిడా స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎన్ఎస్ఈజెడ్) సహకారంతో క్యాప్‌జెమినీ, ఉత్తరప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స ఇన్ స్కిల్లింగ్‌ను ప్రారంభించారు. అత్యాధునిక సెంటర్‌లో తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, కౌన్సెలింగ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు కోడింగ్, టింకరింగ్, రోబోటిక్స్ సౌకర్యాలతో కూడిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (ఎస్టీఈఎం) ల్యాబ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. విద్యార్థులకు అనుకూల అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం. ఇది నిరుద్యోగులు, బలహీన యువకులను చేరుకోవడం ద్వారా భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడంలో సహాయపడటం, జెనరేటివ్ ఏఐ, రోబోటిక్స్, ఫిన్‌టెక్ వంటి కొత్త సాంకేతికతలలో అధునాతన శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సర్వీసెస్ (ఐటీఈఎస్), ఫిన్‌టెక్ సెక్టార్‌లలో ఉపాధిని పెంపొందించడం ద్వారా సంవత్సరానికి వెయ్యి మంది యువ ఔత్సాహికులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ వంటి అధునాతన సాంకేతికతలలో క్యూరేటెడ్ స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సులను క్యాప్‌జెమినీ అందిస్తుంది. పదకొండు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు ఉంటారు. సామాజికంగా, ఆర్థికంగా అట్టడుగున ఉన్న కమ్యూనిటీలు ప్రత్యేక అవసరాలు ఉన్న మహిళలు, యువకులపై ప్రత్యేక దృష్టి సారించి, డిజిటల్ చేరికను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంటుంది. ఈ సందర్భంగా క్యాప్‌జెమినీ సీఈవో అశ్విన్ యార్ది మాట్లాడుతూ క్యాప్‌జెమినీ విప్లవాత్మక సామర్థ్యాలు, సాంకేతికత కలిగి ఉందన్నారు. భారతదేశ ఉపాధిని కోరుకునే యువతరాలలో అపారమైన సామర్థ్యాన్ని మనం చూస్తున్నామన్నారు. బాధ్యతాయుతమైన సాంకేతిక సంస్థగా, అట్టడుగు వర్గాలకు చెందిన యువకులను సరైన డిజిటల్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం, కెరీర్ అవకాశాలను పెంచడం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం లక్ష్యమన్నారు. దేశం డిజిటల్ ఇన్‌క్లూజన్ విజన్‌తో అనుసంధానించబడిధని తెలిపారు. సాంకేతిక ద్వారా రూపొందించబడిన కొత్త ప్రపంచంలో అవకాశాలను స్వీకరించడానికి భారతదేశ యువకులను సిద్ధం చేస్తుందన్నారు. ఈ కేంద్రం 360 డిగ్రీల విధానాన్ని అవలంబిస్తుందన్నారు. కెరీర్ ప్రయాణంలో వ్యక్తులకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ఇది క్యాప్‌జెమిని సర్టిఫికేషన్, మెరుగైన ఎక్స్‌పోజర్ కోసం లైవ్ ఇండస్ట్రీ ప్రాజెక్ట్‌లతో మరింత అనుబంధించబడిందని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులను ప్రముఖ రిక్రూటర్‌లతో ఉంచడం, ఆకాంక్షాత్మక ఉద్యోగాలలో స్థిరమైన కెరీర్‌లను ప్రారంభించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఇది వ్యవస్థాపకత మద్దతు కోసం ఒక వేదికగా కూడా పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్యాప్‌జెమినీ, ఎన్ఎస్ఈజెడ్ మధ్య ఈ సహకారం ఎస్ఏపీ, నాస్కామ్ ఫౌండేషన్, ఎస్ ఫౌండేషన్, ఎఆర్ఎఫ్ ఫౌండేషన్, ఆధార్, ఎడుబ్రిడ్జ్, ది ఇన్నోవేషన్ స్టోరీతో సహా అనేక ఇతర భాగస్వాముల సహకారంతో మరింత బలపడిందని తెలిపారు.

# రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా నల్గొండ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులు 65, 167, 565, 365 లతోపాటు నార్కట్పల్లి నుండి అద్దంకి వెళ్లే రాష్ట్ర రహదారు లపై మొత్తం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను 58 బ్లాక్ స్పాట్స్ గా పోలీసులు గుర్తించారు. వీటిలో అత్యధికంగా హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి 65 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. జాతీయ రహదారి 65 పై చిట్యాల మండలం పెద్దకాపర్తి, చిట్యాల, నార్కెట్పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి, ముత్యాలమ్మ గూడెం, కట్టంగూరు, ఇనుపాముల, టేకుమట్ల ప్రాంతాల్లో.... జాతీయ రహదారి 167 పై కొండ భీమనపల్లి, మీనాక్షి హొటల్, అంగడిపేట ఎక్స్ రోడ్, పెద్దవూర వై జంక్షన్, ఇబ్రహీంపేట, నిడమనూరు పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో... రాష్ట్ర రహదారి 2 %చీూవీ% పై ఎల్లారెడ్డిగూడెం, చర్లపల్లి , పానగల్ ఫ్లైఓవర్, నందిపాడు, ఈదులగూడెం ప్రాంతాల్లో ప్రమాదాలు జరగడానికి గల కారణాలని రోడ్డు సేఫ్టీ అధికారి రిటైర్డ్ ఎస్సై అంజయ్య కలెక్టర్ ఎస్పీలకు తెలిపారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. అనంతరం వారం రోజుల్లో మళ్లీ ఒకసారి సమావేశం నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి అన్ని శాఖల సమన్వయంతో రహదారుల వారిగా సమీక్ష చేస్తామన్నారు. %చీ×జ%, వాళ్ళు %ఱ=ూణ% అనే సాఫ్ట్వేర్ ని రోడ్డు ప్రమాదాల కోసం రూపొందించారని ఈ సాఫ్ట్వేర్ను అన్ని శాఖల అధికారులు ఉపయోగించి సమన్వయంతో రెస్పాండ్ కావాలని కలెక్టర్ కోరారు. జాతీయ రహదారి 565 పై దేవరకొండ రోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాల వద్ద లిఫ్ట్ ఎస్కలేటర్ తో కూడిన ఫుటోవర్ బ్రిడ్జ ను రోడ్డు సేఫ్టీ కమిటీ ఆమోదించి రాష్ట్రానికి పంపిస్తామని, బ్లాక్ స్పాట్స్ పై తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల కారణాలు తెలిపాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి



ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ యాకూబ్, జాతీయ రహదారుల ఈఈ రాజేందర్, డి ఈ రాజశేఖర్, డిఈ గణేష్, ఏ ఈ మహమూద్, ఎక్సైజ్ సూపరిండెంట్, ఆర్టీవో లావణ్య, ఆర్టీసీ అధికారులు, రోడ్ సేఫ్టీ అధికారి రిటైర్డ్ ఎస్సై అంజయ్య, ఐ ఆర్ డి ఏ డేటా కలెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

124 డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో సీసీ రోడ్లు మరియు విద్యుత్ కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకునిరాగా కార్పొరేటర్ ఎన్టీఆర్ నగర్ లో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ కాలనీలో పెండింగ్ ఉన్న మొత్తం సీసీ రోడ్ల కొరకు ఎస్టిమేషన్ వేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా విద్యుత్ సమస్యలు కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్తా , పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు ఆయన వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్, ఫారూఖ్, ఖలీమ్, ఆదర్శ్, అగ్రవాసు, జనయ్య, భిక్షపతి, సన్యాసిరావు, లింగం, మీరయ్య, నార్సింగ్, శ్రీనివాస్, మధులత, అరుణ, జబీన్, సుశీల, దేవి లతో పాటూ జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇస్పెక్టర్స్ రవి కుమార్ మరియు రవీందర్ రెడ్డి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు తుమ్మల భరోసా



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణం మండల పరిషత్ ఆవరణలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకుతో ముఖా ముఖి రైతు భరోసా గురించి అభిప్రాయాలు సేకరించారు. రైతు వేదికలోని రైతులందరి అభిప్రాయాలను రాతపూర్వకంగా తీసుకున్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పోరెడ్డి



నాగమణి, మాడుగులపల్లి, వేములపల్లి, మండలాల వ్యవసాయ అధికారులు సైదా నాయక్, ఋష్యేంద్రమణి, మిర్యాలగూడ డివిజన్ వ్యవసాయ విస్తర్ణాధికారులు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డివిజన్ రైతులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి...

## నారాయణరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

చింతలపాలెం అక్షిత ప్రతినిధి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మల్లారెడ్డిగూడెం ప్రాంత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉస్తెల వీరారెడ్డి గారి ఆరోవ వర్ధంతి వేడుకలను సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం (సిపిఐ కార్యాలయంలో) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న వీరారెడ్డి విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ, వీరారెడ్డి గారు చింతలపాలెం మండల కేంద్రంలో అనేక పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచడం దళితులకు ఇంటి స్థలాలు అందించడం, ప్రజా



సమస్యల పరిష్కారం కోసం, నిత్యం ప్రజల కోసం పాటుపడ్డ వ్యక్తి అని అన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రస్తుతం ఉన్న యువత వీరా రెడ్డి గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గళాలుగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి, సారెడ్డి పాపిరెడ్డి, అమీర్ సాబ్,ఉపతల కోటమ్మ, గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, చిత్తలూరి వీరబాబు, అబ్దుల్ భాష, గోనే అంకయ్య,జియాలుద్దీన్, భీమిశెట్టి పద్మ, సత్యనారాయణ, తాళ్ళూరి సత్యం సురేందర్ ,రామయ్య,చింతల కృష్ణ, కోటిరెడ్డి, ధనంజిరెడ్డి చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బంధన్ మ్యూచువల్ ఫండ్..

Bandhan Mutual Fund
Badhte Raho

## బంధన్ నిఫ్టీ టోటల్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ నిఫ్టీ టోటల్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించింది. ఇది టోటల్ మార్కెట్ ఇండెక్స్‌ను ట్రాక్ చేసే ఓపెన్ ఎండ్ ఇండెక్స్ స్కీమ్. భారతీయ ఈక్విటీ మార్కెట్‌లో 95 శాతం ప్రాతినిధ్యం వహిస్తున్న లార్జ్, మిడ్, స్మాల్, మైక్రో క్యాప్స్‌లో 750 స్టాక్‌లను కలిగి ఉన్న విభిన్నమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని ఈ ఫండ్ పెట్టుబడిదారులకు కల్పిస్తుంది. కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) సోమవారం, 24 జూన్ 2024న తెరవబడుతుంది. శుక్రవారం, 5 జూలై 2024న ముగుస్తుంది. బంధన్ నిఫ్టీ టోటల్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్‌లో పెట్టుబడిని లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, నేరుగా %ష్ట్రజాం%లో చేయవచ్చుఈ సందర్భంగా బంధన్ ఏఎంసీ సీఈవో విశాల్ కపూర్ మాట్లాడుతూ టోటల్ మార్కెట్ ఫండ్ కాన్సెప్ట్ సరళత, విస్తృత కవరేజీకి ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ ఉందని తెలిపారు. ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద ఈటీఎఫ్ లు ఉన్నాయన్నారు. ఇప్పుడు టోటల్ మార్కెట్ ఫండ్స్, నిఫ్టీ టోటల్ మార్కెట్ ఇండెక్స్ ఒక సంవత్సరంలో 3.77 వర్సెస్ 0.88 మెరుగైన రిస్క్–సర్దుబాటు రాబడితో నిఫ్టీ 50ని గణనీయంగా అధిగమించిందన్నారు. 3, 5, 10 సంవత్సరాలలో ఇదే విధమైన ఔట్ పెర్ఫార్మెన్స్‌ని సాధించిందన్నారు. బంధన్ నిఫ్టీ టోటల్ మార్కెట్ ఇండెక్స్ ఫండ్ అన్ని రంగాలు, మార్కెట్ క్యాప్‌లలో సమగ్ర మార్కెట్ భాగస్వామ్యాన్ని అందిస్తుందని తెలిపారు. భారతదేశ ఆర్థిక విజయం నుంచి ప్రయోజనం పొందాలని చూస్తున్న పెట్టుబడిదారులకు ఇది మంచి ఫండ్ అన్నారు. ఇది ఏదైనా ఒక విభాగంలో అవకాశాలను కోల్పోయే ప్రమాదాన్ని తగ్గిస్తుందని, అన్ని విభాగాలను కవర్ చేస్తుందని తెలిపారు

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు....

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ ప్రియతమా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, విదేశీ పర్యటన ముగించుకొని, సోమవారం రోజున స్వదేశానికి వచ్చిన సందర్భంగా వారిని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో వారికి బచ్చన్నపేట ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ కార్యకర్తలు తరలివెల్లి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, పందిపెల్లి సిద్ధిరామిరెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ అనిల్ రెడ్డి, ఎంపీటీసీలు కర్నాల వేణుగోపాల్, గుర్రాల నర్సిరెడ్డి, మల్గ సిద్ధిరాములు, మామిడి ఐలయ్య, గూడెపు తిరుపతి, కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, మాజీ సర్పంచులు ఎండి ఆజాం, కోనేటి స్వామి, బందారం వినయ్ కుమార్, మీసా శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బొమ్మిన ఆంజనేయులు, ఇమ్మడి జితేందర్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, పరదే మల్లేష్, తిరుమల్ రెడ్డి, అంబాల క్రాంతి లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.



# గ్రామీణ వైద్యుల (ఆర్ఎంపీల) పై దాడులను తక్షణమే ఆపివేయాలి

**-తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్**

**ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి**

**-తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీరుద్దీన్**



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

పేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందజేస్తున్న గ్రామీణ వైద్యులు/ ఆర్ఎంపీలపై దాడులను ఆపాలని తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీరుద్దీన్ జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ లు కోరారు.మంగళవారం ఖమ్మంలో జరిగిన తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవ దృక్పథంతో పనిచేస్తున్న ఆర్ఎంపీలను నకిలీ డాక్టర్లని సంబోధించడం విచారకరమన్నారు. ఎన్ ఎం సి ( నేషనల్ మెడికల్ కమిషన్ ) ఐఎంఏ ( ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ) లు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద వర్గాలకు చెందిన ఆర్ఎంపీలు ఈ దాడులతో భయభ్రాంతులకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులతో ఆర్ఎంపిలు అధైర్య పడవద్దని సూచించారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం సంఘ సభ్యులకు నైతిక భరోసా ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ హసన్ జిల్లా కార్యదర్శి షేక్. జానిమియా జిల్లా గౌరవ అధ్యక్షులు నేరెడ హసన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజరుద్దీన్ జిల్లా కోశాధికారి బాబు సాహెబ్ నాయకులు మదార్ సాహెబ్ ఖాసిం మహమ్మద్ ఆషా తానీషా పాషా ఇసాక్ అఫ్జల్ మియా మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న ఆదిభట్ల

**ఆదిభట్ల నుండి టీసీఎస్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం త్వరలో ఏర్పాటు చేస్తాం.. మర్రి నిరంజన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ ఎలక్ట్రిసిటీ రివ్యూ మీటింగ్ లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆదిభట్ల బస్ స్టాప్ నుండి టిసిఎస్ వరకు ఉద్యోగులు , ప్రజల సౌకర్యార్థం, భద్రత కొరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం త్వరలో ఏర్పాటు చేయనునట్లు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. త్వరలో నాదర్గుల్ నుండి ఆదిభట్ల వరకు లైటింగ్ ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కమిషనర్ బాలకృష్ణ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, నాయకులు పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

**వరంగల్ , అక్షిత బ్యూరో**

ఎలాంటి అనుమతులు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గర్భస్రావాలకు పాల్పడుతున్న నలుగురు ముఠా హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు అరెస్ట్ చేసిన వారిలో మహిళలు వున్నారు.ఈ ముఠా నుండి పోలీసులు స్కానింగ్ మిషన్, ద్విచక్ర వాహనం మరియు మూడు సెల్ ఫోనులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో బస్కే స్రవంతి ప్రవీణ్ కుమార్, వయస్సు సంవత్సరాలు, కులం:మాదిగ, వృత్తి: నర్సు కడిపికొండ, కాజీపేట.కాసిరాజు దిలీప్ రాజయ్య, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: రజక, వృత్తి: ప్రవేట్ జాబ్, పత్తిపల్లి గ్రామం, ములుగు మం డలం జిల్లా, ప్రస్తుతము రాయపుర, హన్మకొండ జంగా రాజమని కనకయ్య, వయస్సు: 64సంవత్సరాలు, కులం:యాదవ, వృత్తి: ఆయమ్మ, కుమారపల్లి, హన్మకొండ.ఏకుల నరేష్ కొమురయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ల్యాబ్టెక్నీషియన్, కాశీబుగ్గ, వరంగల్ కు చెందిన వారు వున్నారు.ఈ అరెస్ట్ సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితురాలు బస్కె స్రవంతి గతంలో హనుమకొండ ఓ ఆసుపత్రి లో నర్సు పనిచేసింది. రెండు నెలల క్రితం మరో నిందితురాలు సమీప బంధువులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయాల్సి ందిగా మరో నిందితురాలు రాజమణి స్రవంతిని కోరడంతో నిందితురాలు స్రవంతి హనుమకొం డలోని స్థానికంగా ఎలాంటి అర్హతలు రహస్యం స్కానింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న మరో నిందితుడు కాసిరాజు దిలీప్ సహకారంతో హనుమకొండ వేయిస్థంబాల గుడి ప్రాంతంలో సదరు బాధిత మహిళకు చట్ట వ్యతిరేకం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అమ్మాయిగా నిర్ధారణ అయింది. దీనితో సదరు బాధితకు గర్భస్రావం చేయించాల్సిందిగా నిందితురాలు రాజమణి స్రవంతిని మరోసారి కోరడంతో కాశిబుగ్గ లోని ప్రవైట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న మరో నిందితుడు నరేష్ వద్ద గర్భస్రావం అయ్యేందుకు టాబ్లెట్ తీసుకోని స్రవంతి బాధిత మహిళకు ఇవ్వడంతో ఈ మాత్రను వేసుకున్న బాధిత మహిళకు ఆరోగ్యం క్షిణించడంతో సదరు బాధితకు మహిళ చికిత్స అందించడం కోసం నిందితురాలు ఇద్దరు బాధిత మహిళను హనుమకొండ లోని స్థానిక ఆసుపత్రి లో చేర్పించి అక్కడి నుండి తప్పించుకున్నారు. జరిగిన విషయం డాక్టర్ బాధిత మహిళ తెలిపడంతో సదరు డాక్టర్ జిల్లా వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో వైద్యాధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన హనుమకొండ పోలీసులు చట్ట వ్యతిరేకం లింగ నిర్ధారణ చేసి అక్రంగా గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేశారు. ఈ ముఠాలోని ప్రధాన నిందితురాలు స్రవంతి గతంలోనూ ఇదే తరహాలో అక్రమంగా గర్భస్రావానికి పాల్పడంతో స్రవంతిపై పోలీసులు ఐదు కేసులు నమోదు చేసి జైలుకు తరలించారు.




# అన్నదానానికి దాతలు సహకరించాలి.

**దానధర్మాలతోనే పేరు ప్రఖ్యాతలు**

**అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు ప్రతి మంగళవారం అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నదానానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు దేవరశెట్టి.హను మంతరావుతెలిపారు.మంగళవారం కావడంతో స్వామి వారికి ఆలయంలో తెల్లవారు జాము నుండే అభిషేకాలు ఆకు పూజ ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు వంటి ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారు.అనంతరం నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ సేఫ్టీ అధికారులు కాలేజీ హాస్టల్‌లలో కలుషిత అహారము పై తనిఖీలు చేయాలి..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



మహిళా దక్షిత సమితి సుమన్ నర్సింగ్ కాలేజీ చందనగర్ లో గత ఆదివారం తీసుకున్న ఆహారం తో 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురై స్థానికంగా ఉన్న అర్చన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొనీ ఎ.ఐ.ఎఫ్.డి. ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి హాస్పిటల్ వెళ్లి విద్యార్థులను పరామర్శించడం జరిగింది. హాస్పిటల్ సిబ్బంది తెలిపిన సమాచారం మేరకు మొత్తం 50 మంది విద్యార్థులు ఆసుపత్రి చికిత్స కొరకు రాగా సుమారు 20 మందికి పైగా నయమైందని ఇంకా 18 మంది చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజి యాజమాన్యం నీటి కాలుష్యం వల్ల అస్వస్థతకు గురయ్యారని మాట దాటేస్తున్నారు. నీటి కాలుష్యము అయితే మొత్తం ప్రాంతంలో ఉన్న ప్రజలు అస్వస్థకు గురి కావాలి కానీ విడ్డూరంగా ఒక కాలేజీలో ఉన్న పిల్లలు మాత్రమే ఫుడ్ పాయిజన్ అవ్వడం ఎంది అని ప్రశ్నించారు ఇది పూర్తిగా కాలేజీ ఏజమాన్యం నిర్లక్ష్యం సరైన ఆహారం వారికి ఇవ్వక ఇలాంటి పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. అదేవిధంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ హాస్టల్స్ లో పెడుతున్నటువంటి ఆహార పదార్థాలపై ఎలాంటి తనిఖీలు చేయడం లేదు వారు నామమాత్రంగా ఈ యొక్క జిల్లాలో జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఏ ఒక్క హాస్టల్ కి వెళ్లి తనిఖీలు చేయడం గానీ కనీస ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించకపోవడం వలన ఇలాంటి పరిస్థితి నెలకొన్నదని కాలేజ్ స్టార్ట్ అయిన మొదట్లోనే మొన్న మాదాపూర్ చైతన్య కాలేజ్ లో నిన్న చందానగర్ సుమన్ కాలేజీ లో విద్యార్థుల స్వస్థతకు గురయ్యారు. ఇకనైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్ర విడి తనిఖీలు చేసి ఆయా కాలేజీలో లపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అయన అన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ.

ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరు కావాలి...

పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలిస్తా...

షాది ఖానా ప్రభుత్వ భూములను పరిశీలన

జిల్లా కలేక్టర్ తేజస్ నందలాల్ పవార్...

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా పాఠశాలలోని స్టాఫ్ రూమ్ లోగల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు యంఇఒ సలీం షరీఫ్ ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అన్ని తరగతి గదులను పరిశీలించారు, 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు, పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, సబ్జెక్టు, లెక్కలు, ఫిజికల్ సైన్స్ పై శ్రద్ధ ఎక్కువగా చూపాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమం నిర్వహించిన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నందిగామ హరీష్ ,మల్లారెడ్డిగూడెం గ్రామ వాసి తో కలెక్టర్ మాట్లాడారు. నయా నగర్ లో ఉన్న బీసీ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్నానని కలెక్టర్కు వివరించాడు, హరీష్ ను ఏడవ తరగతిలో తరగతి పరీక్షలలో వచ్చిన మార్కులను పాఠశాల మరియు హాస్టల్లో ఉపాధ్యాయులు, వార్డెన్స్ యొక్క వివరాలను, పనితీరునుఅడిగి తెలుసుకున్నారు. అలాగే భోజన వివరాలను హరీష్ ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుండి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని నిర్లక్ష్యం వహించిన



సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అక్కడ నుండి పట్టణంలోని సాలార్జంగ్ పేట, తుమ్మర బండ పాలెం లో గల ప్రభుత్వ భూమిని ఈద్గా , షాదీఖానా నిర్మాణం కోసం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉండేలా, రహదారుల నిర్మాణానికి వీలుగా, ప్రశాంత వాతావరణంలో షాదీ ఖానా ,ఇద్గా నిర్మాణాలు చేపట్టే విధంగా ఉండాలని దానికి అనుగుణంగా ఉండే ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని కలెక్టర్ ఆర్ డి ఓ సూర్యనారాయణకు తెలిపారు. అక్కడనుండి చిలుకూరు వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కం స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం 20 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సాయి గౌడ్, నాయకులు వంగవీటి రామారావు కందుల కోటేశ్వరరావు గంధం యాదగిరి మదార్ ముస్లిం పెద్దలు ఆల్తా హుస్సేన్, బషీర్ , అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## అమ్మ ఆదర్శ పాఠశాల చేపట్టిన పనులు వేగవంతం పూర్తి చేయాలి

## పాఠశాలలో చేపట్టి పనులు నాణ్యత ప్రమాణాలతో కూడి ఉండాలి

## పనులన్నింటినీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న పనులను వేగవంతం పూర్తి చేయాలి

## వికారాబాద్ జిల్లా

## కలెక్టర్ ప్రతీక్ జైన్

కోడంగల్,అక్షిత ప్రతినిధి :

కోడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, జూనియర్ కళాశాల, గోకాఫసల్ వాద్ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దేవర ఫసల్ వాద్ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ మట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల లో పెండింగ్ ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో నాణ్యత కలిగి ఉండాలని. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు , ఇంకా చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్లాసు రూమ్స్,టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ , కిచెన్ షెడ్ ,త్రాగునీరు , ఎలక్ట్రిసిటీ, పాన్స్ , లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ బగిరత వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. బోర్ ల రిపేర్ వస్తే వెంటనే రిపేరు చే యి%శీ% చాలని, ప్రతిఒక స్కూల్ బిల్డింగ్ ల పై బాగం లో నీరు నిలువ కుండ చర్యలు తీసుకోవాలని ,ఉన్న పేమెంటు లోనే పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనంతరం దౌల్తాబాద్ ఏం పి డి ఓ కార్యాలయం ను సందర్శించి పంచాయతి సెక్రటరి లు, పాఠశాలల ప్రదాన ఉపాద్యాయుల తో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ మీ పరిది లో ఉన్న స్కూల్స్ కు సంబంధించిన పనులు మౌలిక వసతులు త్రాగునీరు, టైలెట్స్ ,లైట్స్, ప్యాన్స్ , మేజర్, మైనర్ రిపేరు పెండింగ్ ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయాలనీ ఆదేశించారు. కలెక్టర్ తో పాటు ఏం పి డి ఓ విజయలక్ష్మి , తహసిల్దారు విజయకుమార్ , ప్రదాన ఉపాధ్యాయులు ఉన్నారు.




# ఘాటు తగ్గి కన్నీటిని తెప్పిస్తున్న 'మిర్చి' రైతన్నల గోసలు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



వాణిజ్య పంటలైనటువంటి పత్తి మిర్చి సాగు చేయడంలో సూర్యాపేట జిల్లాలోనే మొదటి స్థానంగా ఉన్నటువంటి ఉమ్మడి మండలాల అయినటువంటి చింతలపాలెం మరియు మేళచెరువు మండల కేంద్రాలలో అత్యధికంగా మిర్చి సాగు చేయడం జరిగినది గత సంవత్సరం వర్షపాతం సరిగ్గా నమోదు కాకపోవడం వల్ల డ్యాములలో నీరు లేకపోవడం వల్ల సాగర్ ఎడమ కాలువ నీళ్లు విడుదల కాలేదు దీనివల్ల మెట్ట ప్రాంత రైతులు చాలా ఇబ్బంది పడ్డారు కృష్ణానది ఒడ్డున గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినటువంటి ఎత్తిపోతల పథకాల ద్వారా మరియు బోరు మోటర్లు ద్వారా రాత్రనకా పగలనకా కష్టపడి రైతులు లక్షల పెట్టుబడి పెట్టి మిర్చి సాగు చేయడం జరిగినది పోయిన సంవత్సరం ఇదే సమయానికి క్వింటాల్ మిర్చి ధర 18 వేల నుంచి 25 వేల దాకా ధర పలకటంతో రైతులు ఈ సంవత్సరం కూడా ఆశ జనకంగా ఉంటుందని ఆశతో ఎక్కువ విస్తీర్ణంలో మిరప సాగు చేయడం జరిగినది కానీ తీరా పంట చేతికి వచ్చేవరకు రైతు పొలాల్లోనే క్వింటాల మిర్చి ధర 16 వేలు ఉన్నప్పటికీ కూలీలు కోత ఖర్చు అధికంగా ఉండటం వల్ల గిట్టుబాటు కావడంలేదని శీతల గిడ్డంగులలో నిలవంచటం జరిగినది ఒకవైపు దిగుబడుల అధికంగా రావడం విదేశాలకు ఎగుమతులు నిషేధించడం వల్ల ధరలు తగ్గిపోవడం జరిగింది కానీ ఇప్పుడు పెట్టుబడి సీజన్ కావటం వల్ల రైతులు మిర్చి అమ్ముకోవాలి అని చింతలపాలెం దొండపాడు గ్రామాల్లోని కోల్డ్ స్టోరేజ్ ల వద్దకు వెళితే మిరపకాయ బస్తాలను వేలంలో నిర్వహించగా క్వింటాలకు తొమ్మిది వేల నుంచి 15 వేల లోపే కొంటున్నారని కనీసం గుంటూరు ఖమ్మం మార్కెట్లో రేటు 18 నుంచి 20,000 దాకా ఉన్నప్పటికీ కనీసం అక్కడి రేట్లకు దగ్గరలో కూడా పెట్టడం లేదని వ్యాపారస్తులందరూ కుమ్మక్కై ధరలు తగ్గిస్తున్నారని వీటిపై ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవడం లేదని భవిష్యత్తులో వ్యవసాయం చేయాలంటే భయమేస్తుందని రైతులు ఒకరినొకరు అనుకోవడం జరుగుతుంది

## రైతు యొక్క ఆవేదన వివరణలో



లక్షల పెట్టుబడి పెట్టి మిర్చి సాగు చేశామని కనీసం కూలీల ఖర్చు కూడా మిగలటం లేదని పాసు పుస్తకాలు తాకట్టుపెట్టి పెట్టుబడి పెట్టడం జరిగిందని భవిష్యత్తులో ఇలాగే రేటు ఉంటే వ్యవసాయం చేసే రైతులందరూ ఆత్మహత్య చేసుకోవడం తప్పదని అధికారులు చొరవ తీసుకొని సరైన గిట్టుబాటు ధర కల్పించాలని చింతలపాలెం గ్రామానికి చెందినటువంటి కందుల వెంకట్ రెడ్డి గారు ఆవేదన తెలియజేయడం జరిగింది.


# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

## రైతు భరోసాకు రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ హ్యాండ్లూమ్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం నాడు, జిల్లాలోని గానుగుపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయహాండ్లూమ్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం అమలు కోసం అన్ని జిల్లాల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈ రైతుల అభిప్రాయాల సేకరణ నేపథ్యంలో జనగామ జిల్లాకు సంబంధించి రైతు కాకర్ల శ్రీనివాస్ తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా రైతు కాకర్ల శ్రీనివాస్ మాట్లాడారు. పది ఎకరాల భూమి ఉన్న రైతులకు ఈ రైతు భరోసా పథకాన్ని అందించాలన్నారు. నిజమైన రైతులకు ఈ పథకం అందేలా చూడాలన్నారు. పేద రైతులకు, వ్యవసాయంపై మాత్రమే ఆధారపడే అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేకూర్చాలని కోరారు. అలాగే రైతు రుణమాఫీ కింద కౌలు రైతులకు ఆంక్షలు లేకుండా ఈ పథకాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, రైతులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని రైతు మంత్రికి విజ్ఞప్తి చేశారు.అదే విధంగా జిల్లాలోని మూడు రైతు వేదికలలో పాల్గొన్న రైతుల నుంచి అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి, ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అన్ని జిల్లాల వ్యవసాయాధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటైన సబ్ కమిటీ రాష్ట్ర రైతాంగ అభిప్రాయాల మేరకే ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వేసే పంట గురించి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డీఏఓ వినోద్ కుమార్, ఏఈఓలు, ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.



# సేవే మార్గంగా శ్రీ కృష్ణా యూత్ ముందుకు సాగుతుంది..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా సోమ వారం ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసి ఉచిత మెడికల్ క్యాంప్ లో వైద్య పరీక్షలు చేయించు కున్న వారికి మమత హాస్పిటల్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం వారిని ఆస్పత్రికి తరలించడం జరిగింది.శ్రీ కృష్ణ యూత్, జగదీశ్ యువత సభ్యులు వివేక్ గౌడ్ ఆధ్వర్యంలో నిన్నటి రోజున సోమవారం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించిందని అన్నారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సోమవారం రోజు మమత హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులో సుమారు 1200 మందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు,వైద్యుల పరీక్షల అనంతరం 100 మందికి శాస్త్ర చికిత్సలు,28 మంది గర్భవతి మహిళలకు కాన్పు వరకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పూర్తి చేశారు.అందులో భాగంగా మంగళ వారం మమత హాస్పిటల్స్ లో ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలను పరామర్శించి,అవసరం ఉన్న అన్ని రకాల వైద్య సేవలు మా నియోజకవర్గ ప్రజలకు అందించాలని అందుకు మా వంతు సహకారం ఉంటుందని మమత హాస్పిటల్స్ సుపరడెంట్ ని కలిసి వివరించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

చేర్యాల,జూన్ 25 అక్షిత ప్రతినిధి: డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేస్తున్నందున, మంగళవారం చేర్యాల పాత బస్టాండ్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు కౌన్సిలర్లు ముస్త్యాల తార యాదగిరి, ఆడేపు నరేందర్, తుమ్మలపల్లి సంజీవులు నాయకులు ఆడేపు చంద్రయ్య, ఆగం రెడ్డి, దాసరి శ్రీకాంత్, ప్రసాద్, సనాది భాస్కర్, కాటం మల్లేశం, బడే మియా, ఎండీ జౌర్, బుడిగే రమేష్, బుడిగే వెంకటేష్, కాటం శ్రీనివాస్, జిల్లా రాజేశం, తడ్క లింగం, తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరండి

## -జనగామ పట్టణ గౌరవ అధ్యక్షులు మోటే శ్రీశైలం

**చేర్యాల,జూన్ 25 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జులై 4న జనగామ పట్టణంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన ఏర్పాటు చేసిన విగ్రహా ఆవిష్కరణకు చేర్యాల ప్రాంతం నుండి కురుమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కురుమ సంఘం జనగామ పట్టణ గౌరవ అధ్యక్షులు మోటే శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణంలోని బీరప్ప దేవాలయం వద్ద మంగళవారంవిగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను కురుమ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రక్త అక్షరాలతో లిఖించిన సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు జూకంటి శ్రీశైలం, దయ్యాల శ్రీనివాస్, యేంద్రు వైకుంఠం కర్రె రాములు, చేర్యాల ప్రాంత కురుమ సంఘం నాయకులు శెవల్ల రాజయ్య, అందె బీరయ్య, అందె నాని బాబు, అందె అశోక్, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, ఈరి భూమయ్య, శెట్టే ఓజయ్య, నంగి కనకయ్య, ఎల్లయ్య, రవి, అంజయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్ఐ

**చేర్యాల,జూన్ 25 అక్షిత ప్రతినిధి:**

అంతర్జాతీయ మారక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మంగళ వారం చేర్యాల ఎస్ ఐ దామోదర్ ఆధ్వర్యంలో మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలోని విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాల పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ దినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్,భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపురాజు తండ్రి అయినాపాలెపు చిన్నారెడ్డి,ద్వాదశ దిన కర్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి,విచ్చేసి కీర్తిశేషులు చిన్నారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసినివాళి అర్పించారు. ఈయొక్క కార్యక్రమంలోపాలెపు రాజు కుటుంబ సభ్యులు బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**




మండలం లోని కొత్తూరు బంధనపల్లి ,ఏకే తండా ,సూర్య తండా, గ్రామ పంచాయతీల ప్రజల కొరకు కొత్తూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏకశిలా హాస్పిటల్స్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిర%శీ%లో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమా%శీ%డ్ల యశస్విని రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సామాజిక కార్యకర్త కందికట్ల సంతోష్ కుమార్,, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకన్న, గ్రామం ఎంపీటీసీ రాధా రాజమ్మ గారు, గ్రామ కాంగ్రెస్ పార్టీ చిర్ర నాగరాజు చెరుకూరు నాగేశ్వరరావు, దొమ్మడి శ్రీశైలం, అప్పాడి నరసింహారావు తానికొండ రంగారావు నాలం రవి, మందటి సుదర్శన్ రెడ్డి, దొమ్మటి కుమార్ దొమ్మటి రాజేందర్, బోవనగిరి సంపత్, చిర్ర బాబు పసునూరి శ్రీకాంత్ , కందికట్ల కొమురయ్య కందికట్ల రాజయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు కందికట్ల విజయ్, కందికట్ల శ్రీనివాస్, ఏకశిలా హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీమతి పి శ్రీదేవి గారు, కార్డియాలజిస్ట్ డాక్టర్ వి లావణ్య , ఆర్థోపెటిక్ డాక్టర్ రణధీర్ గారు, పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజన్, జనరల్ మెడిసిన్ డాక్టర్ నవీన్ గారు, పిడియాట్రిక్ డాక్టర్ సందీప్ గారు, గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తన గారు, ఈ కార్యక్రమానికి ఔషధల దాతగా కోళ్ల నాగరాజ్ ఫార్మసీ ఎండి...హాస్పిటల్ యాజమాన్యం %డ% సిబ్బంది, వైద్య అధికారులు, మండల నాయకులు,స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

## -విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## -పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలుగా వస్తున్న విద్యారంగం మీద దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు కనీసం విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం నాడు కులానికి ఒక గురుకులాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారని ఇది సరైన కాదని అన్ని కులాలకు కలిపి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా కామన్ విద్యా విధానాన్ని పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వేరువేరు కులాలకు పాఠశాలలను సపరేట్గా ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సమానత్వ భావన రాదన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం ఏర్పరిచిన గురుకులాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని కనీసం మౌలిక సదుపాయాలు లేవన్నారు. టీచర్ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫిజియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి హాస్టల్స్ కు పక్కాభవనాలు నిర్మించాలన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని పాలేరు జేఎన్టీయూ కాలేజీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి జి మస్తాన్ సాగర్ రామకృష్ణ శ్రీకాంత్ సంపత్ కిరణ్ ఉమేష్ గోపి భాను తదితురులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు

## పిఎసిఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్

**వేములపల్లి అక్షితన్యూస్:**



ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందుబాటులో ఉన్నట్లు పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ విత్తనాలు చిట్టీ పొట్టి రకం 10 కిలోలు , అంకుర్ పద్మ 10 కిలోలు, అంకుర్ 101 10 కిలోలు, కల్కి 369 10 కిలోలు,కలెక్టర్ 10 కిలోలు,ఎంటియు 1010 25 కేజీల ధర రూ.987.50,కే ఎన్ ఎం 118 25 కేజీలు ధర 987.50, ఎరువులుయూరియా 50 కేజీలకు ధర రూ.266.50, డిఏపి 50 కేజీలకు ధర రూ.1350, 20:20:013: 50 కేజీల ధర రూ 1150, అందుబా టులో ఉన్నట్లుతెలిపారు. అవసరమైన రైతులు తమ వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్ కాపిలను తీసుకొని రావాలన్నారు.